సమావేశము - VI
వాల్యూము - IV
నెం. 1

వెల : రూ. 20-00
16 డిసెంబర్, 2016
శుక్రవారం,
(శక సం. 1938,
అగ్రహాయణ - 25)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రం | ... | 18 |
| 3. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 18 |
| 4. | జీరో అవర్ | ... | 18 |
| 5. | లఘు చర్చ : "పెద్ద నోట్ల చలామణి రద్దు మూలంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరియు సామాన్య ప్రజలపై ప్రభావం" గురించి | ... | 20 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – మొదటి రోజు)

## శుక్రవారం, డిసెంబరు 16, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**మిషన్ కాకతీయ క్రింద చెరువుల పునరుద్ధరణ**

ప్రశ్న నెం. 1(1843)

సర్వశ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల), రాథోడ్ బాపూరావు(బోథ్), వేముల వీరేశం(నక్రేకల్), అనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్), సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి) – గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఇప్పటివరకు మిషన్ కాకతీయ పథకం క్రింద పూడిక తీసి, పునరుద్ధరించిన చెరువుల జిల్లావారి వివరాలు ఏమిటి;

(ఆ) సదరు పథకం నిమిత్తం చేసిన వ్యయం వివరాలు ఏమిటి;

(ఇ) ఇప్పటివరకు అభివృద్ధి చేసిన ఆయకట్టు విస్తీర్ణం ఎంత;

(ఈ) రాబోయే సంవత్సరంలో పునరుద్ధరించాల్సిన చెరువుల వివరాలు ఏమిటి?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీశ్ రావు):– (అ, ఆ, ఇ) ప్రశ్నలకు సంబంధించి పట్టికను సభా సమక్షంలో ఉంచడమైనది.

శాసనసభ ప్రశ్న నెం. 1843 యొక్క సమాధానం (అ), (ఆ), &(ఇ) కోసం జిల్లావారీ వివరాలు

| వరుస సంఖ్య | జిల్లా | పునరుద్ధరించిన చెరువుల సంఖ్య | ఖర్చు చేసిన వ్యయం (రూ.లలో) | స్థిరీకరించిన ఆయకట్టు ఎకరాలలో |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | అదిలాబాద్ | 52 | 3652 | 17102 |
| 2. | కొమురం భీమ్ | 206 | 4910 | 18138 |
| 3. | మంచిర్యాల | 179 | 2920 | 13310 |
| 4. | నిర్మల్ | 177 | 3355 | 20340 |
| 5. | కరీంనగర్ | 234 | 3547 | 18817 |
| 6. | పెద్దపల్లి | 143 | 1910 | 9948 |
| 7. | జగిత్యాల | 252 | 2805 | 33419 |
| 8. | సిరిసిల్ల రాజన్న | 96 | 1730 | 10151 |
| 9. | వరంగల్ అర్బన్ | 105 | 3722 | 9254 |
| 10. | వరంగల్ రూరల్ | 279 | 4914 | 27769 |
| 11. | జయశంకర్ భూపాల్‌పల్లి | 373 | 9559 | 30666 |
| 12. | జనగాం | 160 | 1767 | 14778 |
| 13. | మహబూబాబాద్ | 522 | 3936 | 46169 |
| 14. | ఖమ్మం | 413 | 6668 | 40040 |
| 15. | భద్రాద్రి కొత్తగూడెం | 658 | 6220 | 44821 |
| 16. | నిజామాబాద్ | 267 | 7696 | 37113 |
| 17. | కామారెడ్డి | 377 | 7316 | 31879 |
| 18. | సంగారెడ్డి | 277 | 5961 | 17399 |
| 19. | సిద్దిపేట్ | 1034 | 9034 | 45193 |
| 20. | మెదక్ | 810 | 8831 | 32263 |
| 21. | రంగారెడ్డి | 276 | 2609 | 15034 |
| 22. | మేడ్చల్ (మల్కాజ్‌గిరి) | 91 | 906 | 6378 |
| 23. | వికారాబాద్ | 319 | 8098 | 39611 |
| 24. | మహబూబ్‌నగర్ | 349 | 4922 | 20222 |
| 25. | వనపర్తి | 148 | 4272 | 11870 |
| 26. | నాగర్‌కర్నూల్ | 96 | 2151 | 2776 |
| 27. | జోగులాంబ (గద్వాల్) | 257 | 3897 | 21003 |
| 28. | నల్గొండ | 404 | 6875 | 38089 |
| 29. | యాదాద్రి (భువనగిరి) | 232 | 4587 | 20266 |
| 30. | సూర్యాపేట | 245 | 7981 | 26756 |
| 31. | హైదరాబాదు | ఏమీలేదు | ఏమీలేదు | ఏమీలేదు |

(ఈ) ఈ సంవత్సరం వర్షాలు పడి చెరువులు నిండిన కారణంగా మిషన్ కాకతీయ మూడవ దశలో వర్షాభావ ప్రాంతాల్లో నిండని చెరువుల పునరుద్ధరణ, చెరువుల ఫీడర్ ఛానెల్లను,

అనుకూలంగా ఉన్నచోట కొన్ని కొత్త చెరువులను మిషన్ - కాకతీయ - మూడవ దశలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటి ఎస్టిమేట్ల తయారీ జరుగుతున్నది. 2017 జనవరి చివరి వారంలో మూడవ దశ పనులు ప్రారంభం అవుతాయి.

శ్రీ చల్లా ధర్మారెడ్డి : అధ్యక్షా, సభకు నమస్కారం. మిషన్ కాకతీయ అనే కార్యక్రమం ఒక భృహత్తరమైన కార్యక్రమం. దీని రూపకర్త గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు. ఆ కార్యక్రమాన్ని హరీష్‌రావు గారు, మెషీన్ లాగ ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఫేజ్. 1, ఫేజ్. II ద్వారా చెరువులకు సంబంధించిన పూడికతీత పనులు జరిగాయి. మిషన్ కాకతీయ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఎంత లాభం జరిగింది? ఫేజ్. III ద్వారా మరిన్ని చెరువులను పునరుద్ధరిస్తామని మంత్రి గారు చెప్పారు. ఫేజ్. III ద్వారా ఎన్ని చెరువులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు? జనవరి, 2017 వరకూ చెరువులకు సంబంధించిన పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తే బాగుంటుందని నా సూచన. చెరువులన్నింటికీ జియో ట్యాగింగ్ చేస్తామంటున్న విషయం వాస్తవమేనా, వాస్తవం అయితే, ఇప్పటివరకూ ఎన్ని చేశారు, దాని వల్ల ప్రయోజనం ఏమిటో తెలియజేయాలని కోరుతున్నాను. మిషన్ కాకతీయ ద్వారా చేపట్టిన పనుల వల్ల భూగర్భజలాల పెరుగుదల ఏమైనా జరిగిందా ? గత పది సంవత్సరాలలో, ఉమ్మడి రాష్ట్రంలో చిన్న నీటిపారుదల శాఖకు ఇచ్చిన నిధులు ఎంత? ఈ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన బడ్జెట్ ఎంత? ఫేజ్. I, ఫేజ్ .II కి సంబంధించి ఎంత ఖర్చు పెట్టారు, ఫేజ్. III కి ఎంత కేటాయించగలరో కూడా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాథోడ్ బాపూరావు : అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా వెనుకబడిన జిల్లా. బోథ్ నియోజకవర్గానికి సంబంధించి 92 చెరువులు 9 మండలాలలో ఉంటే, 52 చెరువులకు సంబంధించిన పనులను మిషన్ కాకతీయ ద్వారా పూర్తి చేయడం జరిగింది. అలాగే మూడవ విడతలో కొత్త చెరువుల నిర్మాణం చేయాలని కోరుతున్నాను. మూడవ విడతలో ఎన్ని చెరువులను మంజూరు చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. ఇప్పటివరకూ ఖర్చు చేసిన వ్యయం ఎంత, ఇప్పటివరకూ అభివృద్ధిపరచిన ఆయకట్టు విస్తీర్ణం ఎంత, రాబోయే సంవత్సరంలో పునరుద్ధరించే చెరువుల వివరాలను తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల వీరేశం : అధ్యక్షా, గతంలో మైనర్ ఇరిగేషన్ నిర్లక్ష్యానికి గురయ్యింది. టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇటీవల కాలంలో ఫేజ్. II క్రింద ఎన్ని చెరువులను పూర్తి చేశారు, వాటి వివరాలు ఏమిటి? ఈ చెరువులను పూర్తి చేయడం ద్వారా ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇవ్వగలిగాము అనే వివరాలు చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాము. చెరువులకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేశారనే వార్తలు వచ్చాయి. ఆ విధంగా ఎన్ని చెరువులకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేశారు, దానివల్ల ఉపయోగం ఏమిటి? చెరువుల పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని పంట పొలాలకు ఉపయోగించాలనే ఒకసిస్టమ్‌ని మిషన్ కాకతీయ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం జరుగుతుందని అన్నారు. చెరువుల మట్టికి సంబంధించి సాయిల్ టెస్టింగ్ చేయిస్తున్నామని గతంలో మంత్రి గారు చెప్పారు. ఎన్ని చెరువులకు సాయిల్ టెస్టింగ్ నిర్వహించారు. ఎంత మట్టిని రైతాంగం తీసుకెళ్లారు. దాని ద్వారా రైతాంగానికి ఎంత మేరకు ఉపయోగం కలిగింది అనే వివరాలు తెలియజేయాలి. ఒక పెద్ద చెరువు నిండితే, దాని ద్వారా అనేక చెరువులు నిండాయి. ఎన్ని చెరువులకు ఫీడర్ ఛానెల్స్ బాగుచేశారు. దానికి ఎన్ని నిధులు కేటాయించారు. పూడికతీత పూర్తయిన చెరువుల కట్టలపైన ఈత, ఖర్జూర చెట్లు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈత, ఖర్జూర చెట్లను ఎన్ని నాటారు? ఎన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్‌ను ఫిక్స్ చేశారు. ఎఫ్‌టీఎల్ ఫిక్స్ చేసిన చెరువుల చుట్టూ చెట్లు నాటుతామని మంత్రి గారు చెప్పారు, దాని వివరాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

**10.10 ఉ.** శ్రీ ఏ.రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, మిషన్ కాకతీయకు సంబంధించి మన రాష్ట్రంలో మొత్తం 46,447చెరువులు ఉన్నట్లుగా గుర్తించామని ప్రభుత్వం చెప్పింది. ప్రతి సంవత్సరం మిషన్ కాకతీయ ప్రోగ్రాం కింద 20 శాతం చెరువుల చొప్పున టేకప్‌చేసి అయిదు సంవత్సరాలలో మొత్తం చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఫేజ్-I, ఫేజ్-II ఇప్పటివరకు పూర్తయిందని ప్రభుత్వం చెబుతున్నది. అసలు ఫేజ్-Iలో ప్రభుత్వం పునరుద్ధరణ కోసం తీసుకున్న చెరువుల సంఖ్య ఎంత? వాటికి కేటాయించిన నిధులెన్ని? ఖర్చు చేసింది ఎంత? అందులో ఏమైనా అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయా? ఒకవేళ ఆరోపణలు వస్తే ఎంతమేర నిధులు ఈ అక్రమాలలో నిగ్గుతేల్చారు? ఏ అధికారుల మీద చర్యలు తీసుకున్నారు? ఫేజ్-IIలో కూడా ప్రభుత్వం పునరుద్ధరణ గురించి సుమారు 9వేల చెరువులను తీసుకున్నప్పటికీ మంజూరైన చెరువులు మాత్రం 8,913. మాకున్న సమాచారం

ప్రకారం సెప్టెంబర్ మాసం వరకు 267 చెరువులు మాత్రమే పూర్తయ్యాయి. కాబట్టి ఫేజ్-IIలో కూడా ఎన్ని చెరువులను ప్రభుత్వం టేకప్‌చేసి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది? ఈరోజు వరకు ఎన్ని చెరువులు పూర్తయ్యాయి? వాటికి ఎన్ని నిధులు కేటాయించారు? ఖర్చు చేసింది ఎంత అనే వివరాలు తెలియజేయాలి. అదే విధంగా ములుగు నియోజకవర్గంలో జరిగిన అవినీతి గురించి మంత్రిగారి దృష్టికి వచ్చి దానిమీద మంత్రిగారు ఏమైనా విచారణకు ఆదేశించారా? విచారణకు ఆదేశిస్తే దానిగురించి మంత్రిగారేమైనా చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించారా, ఆదేశిస్తే విచారణలో తేలిన అంశాలేమిటి అనేది స్పష్టతనివ్వాలి.

అదే విధంగా తెలంగాణకి వరప్రధాయిని చెరువులే కాబట్టి చెరువులను కబ్జా చేసినవారు ఎంతటివారైనా కూడా కచ్చితంగా తొలగిస్తామని పదేపదే మంత్రివర్యులు చెబుతుంటారు. ప్రధానంగా సినిమా హీరోలంటే ప్రజలకు ఆదర్శంగా ఉండి మంచిని ప్రజలకు భోదించేవారు కాబట్టి వారిని ప్రజలు ఆదర్శంగా తీసుకుంటారు. హైటెక్ సిటీ ఎదురుగా గురుకుల భూములలో ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం కోసం అక్కడ ఉండే చెరువును పూడ్చేసి అడ్డంగా గోడ నిర్మించి కొన్ని ఎకరాలు ఆక్రమించుకొని పంక్షన్‌హాల్‌ను నిర్వహిస్తున్నారనే విషయం పదేపదే ప్రభుత్వం దృష్టికొచ్చింది, పదేపదే టి.వి చానళ్లల్లో, వార్తా పత్రికలలో కూడా వచ్చింది. ఈ విషయం గురించి అక్కినేని నాగార్జున గారు కూడా స్పందించారు. కానీ నేటివరకు ఆ ఆక్రమణలను ఎందుకు తొలగించలేదు, ఎందుకు చర్యలు తీసుకోలేదు, ఏ శక్తులు అడ్డు పడుతున్నాయి, ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారనేది మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాల నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు ఉపయోగపడుతున్న మాట వాస్తవం. అదే సందర్భంలో ఉపాధిహామీలో చేసిన పనులను కూడా కొన్నిచోట్ల మిషన్ కాకతీయ కింద రికార్డు చేశారు. ఆ విధంగా ఎన్ని చేసినట్లుగా మంత్రిగారి దృష్టికొచ్చింది? వాటిమీద మంత్రిగారు తీసుకున్న చర్యలేమిటి? వరంగల్ జిల్లా మరియు ఇంకొన్ని చోట్ల మిషన్ కాకతీయలో అక్రమాలు జరిగినట్లుగా ప్రభుత్వం దృష్టికొచ్చినందుకు ప్రభుత్వమే ఒక విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఎన్ని చెరువులలో అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారణ చేసింది? తప్పు చేసిన కాంట్రాక్టర్ల నుంచి ఇప్పటివరకు ఎంత సొమ్మును రికవరీ చేశారు? అక్రమాలకు సహకరించిన అధికారులపైన మంత్రిగారు తీసుకున్న చర్యలేమిటనేది చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఒక్కొక్క సభ్యుడు అయిదారు ప్రశ్నలు అడుగుతున్నారు. అన్నింటికి సమాధానం చెప్పాలంటే సుమారు గంట సమయం పడుతుంది కాబట్టి షార్ట్ డిస్‌కషన్ పెడితే నాకు అభ్యంతరం లేదు. సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానం చెబుతాను. ఇంకా వివరంగా ఏమైనా సమాచారం కావాలంటే వారిని ఇంకొక ఫాంలో రమ్మని చెప్పండి. చెరువుల పునరుద్ధరణ అనేది తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష. తెలంగాణ ఉద్యమం జరిగిన సందర్భంలో మేం ఎప్పుడు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినా చెరువుల పునరుద్ధరణ జరగాలని గ్రామ గ్రామాన ప్రజలు చెప్పేవారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ ఉద్యమ ఆకాంక్షను నిజం చేస్తూ మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు.

సభ్యులు ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ మిషన్ కాకతీయ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో ఎంత పూడిక మట్టి తీశారు? ప్రజల భాగస్వామ్యమేమిటని అడిగారు. ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా ఇంత గొప్పగా జరిగింది అంటే ప్రజలు చాలా పెద్దఎత్తున పాల్గొని దీనిని ఓన్ చేసుకొని చేసిన కార్యక్రమం ఏదంటే అది మిషన్ కాకతీయ అని చెప్పుకోవచ్చు. నిజంగా చెప్పాలంటే మిషన్ కాకతీయ గురించి మొదటి సమావేశం జరిగినప్పుడు స్వచ్ఛందంగా రైతులు మట్టిని తీసుకెళతారా అని మేం అనుమానం వ్యక్తం చేయగా గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిందేమిటంటే మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు, మీరు కార్యక్రమాన్ని ముందు మొదలు పెట్టండి రైతులు చెరువులలో వచ్చిన పూడిక మట్టిని తీసుకెళ్లి వారి పొలాల్లో చల్లుకుంటారని చెప్పారు. అదే విషయం ఈరోజు ఆచరణలో నిజమైంది.

మిషన్ కాకతీయ ప్రోగ్రాంలో మొదటి దశలో 3.45 కోట్ల ట్రాక్టర్ల మట్టిని రైతులు తీసుకెళ్లారు. రెండవ దశలో ఇప్పటివరకు 2.55 కోట్ల ట్రాక్టర్ల ట్రిప్పుల మట్టిని అంటే మొదటి, రెండవ దశల్లో ఇప్పటివరకు 6 కోట్లకు పైగా ట్రాక్టర్ల ట్రిప్పుల మట్టిని రైతులు స్వచ్ఛందంగా తీసుకెళ్లారు. దీనిని లెక్కవేస్తే సుమారు రూ.500 కోట్ల విలువ ప్రజల భాగస్వామ్యం ద్వారా స్వచ్ఛందంగా మిషన్ కాకతీయ కార్యక్రమంలో ప్రజలు రావడం జరిగింది. అదే విధంగా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలిగిందని అడిగారు. ముఖ్యంగా చెరువుల పునరుద్ధరణ వలన భూగర్భజలాలు పెరిగాయి. అత్యధికంగా మెదక్ జిల్లాలో 15.17 మీటర్ల భూగర్భజలాలు ఈసారి పెరిగాయి. అత్యల్పంగా

మహబూబ్‌నగర్ జిల్లాలో 1.81 మీటర్ల భూగర్భజలాలు ఈసారి పెరిగాయి. ఓవరాల్‌గా చూస్తే ఆదిలాబాద్ జిల్లాలో 8.92 మీటర్లు, కరీంనగర్ జిల్లాలో 9.13 మీటర్లు, ఖమ్మం జిల్లాలో 5.50 మీటర్లు, మెదక్ జిల్లాలో 15.17, నల్గొండ జిల్లాలో 9.63 మీటర్లు, నిజామాబాద్ జిల్లాలో 10.24, రంగారెడ్డి జిల్లాలో 6.29, వరంగల్ జిల్లాలో 9.10 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి.

అదే విధంగా మిషన్ కాకతీయ కార్యక్రమం గురించి ఇప్పటివరకు ఎన్ని నిధులు ఖర్చు చేశారని ధర్మారెడ్డి గారు అడిగారు. గతంలో రెండు చెరువులు శాంక్షన్ చేయాలంటే ఎన్నిసార్లు మంత్రుల చుట్టూ, చీఫ్ ఇంజనీర్ల ఆఫీసు చుట్టూ తిరగాల్సి వచ్చేదో బహుశా ఇక్కడ ఉండే సీనియర్ సభ్యులందరికీ తెలుసు. మిషన్ కాకతీయ గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఏం చెప్పారంటే ప్రతిపక్షమూ, విపక్షమూ, స్వపక్షమూ అని కాకుండా రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్క చెరువు పునరుద్ధరణ జరగాలి, ప్రతి నియోజకవర్గంలో 20 శాతం చెరువులను పునరుద్ధరణకు తీసుకోవాలి, గౌరవ ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఏ ఎమ్మెల్యే స్పందించినా స్పందించకపోయినా ప్రతి నియోజకవర్గం నుంచి 20 శాతం చెరువులను తీసుకోమని ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా చేయడం జరిగింది.

2005-06లో చెరువుల పునరుద్ధరణ గురించి మన తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన నిధులు రూ.148 కోట్లు. 2006-07లో రూ.184 కోట్లు, 2007-08లో రూ.189 కోట్లు. గత పది సంవత్సరాలలో అత్యధికంగా 2012-13లో రూ.715 కోట్లు కేటాయించారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మిషన్ కాకతీయ-I కింద రూ.2,595 కోట్లు చెరువుల పునరుద్ధరణ కోసం కేటాయించడం జరిగింది. మిషన్ కాకతీయ -II కింద రూ. 3,130 కోట్లు ఇప్పటివరకు మంజూరు చేయడం జరిగింది. ఫేజ్ –III గురించి కూడా ధర్మారెడ్డి గారు ప్రశ్న అడిగారు. ఫేజ్ –III గురించి ఇందాకనే నేను చెప్పినట్లుగా చాలాచోట్ల చెరువులలో నీళ్లు ఉండటం మూలంగా అధికారులు పూర్తిస్థాయి అంచనాలు వేయడానికి అవకాశం లేదు. అందువల్ల వర్షం తక్కువగా కురిసిన మహబూబ్‌నగర్ జిల్లా, పార్ట్ ఆఫ్ రంగారెడ్డి, పార్ట్ ఆఫ్ ఖమ్మం వంటి జిల్లాలలో వర్షాలు పడనందున చెరువుల్లో నీరు చేరకుండా ఉన్నందున అటువంటి వాటికి మిషన్ కాకతీయ ఫేజ్-IIIలో అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరడం జరిగింది.

ముఖ్యంగా ఫీడర్ ఛానల్స్‌కి అధిక ప్రాధాన్యతనివ్వడం మూలంగా ప్రతి వర్షపు చుక్క చెరువుల్లోకి రావాలనేది ప్రభుత్వ ఆకాంక్ష. కొన్నిచోట్ల చెరువుల్లో నీళ్లు ఉన్నా కూడా మిషన్ కాకతీయ ఫేజ్-IIIలో ఫీడర్ ఛానల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశముంటుంది కాబట్టి దానికి కూడా ప్రాధాన్యతనివ్వాలని M.K-IIIలో నిర్ణయించడం జరిగింది. సభ్యులు బాబూరావు గారు మాట్లాడుతూ వారి నియోజకవర్గంలో చాలా తక్కువ చెరువులు ఉన్నాయి, ఆదిలాబాద్ జిల్లాలో వర్షపాతం చాలా అధికంగా ఉన్నందున నీటి లభ్యత ఉన్నది కాబట్టి కొన్ని కొత్త చెరువుల నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని కోరారు. మీ నియోజకవర్గంలో ఎక్కడైనా రైతులు భూములివ్వడానికి సిద్ధంగా ఉంటే తప్పకుండా M.K-IIIలో కొత్త చెరువులకు ప్రతిపాదనలు పంపితే వాటిని కూడా తీసుకుంటామని మనవిచేస్తున్నాను. అదే విధంగా వారి నియోజకవర్గంలోని చింతల్‌బోరీలో మిషన్ కాకతీయ ఫేజ్-Iలో రూ.7.64 కోట్లు కేటాయించాం. అది కూడా 2010-11 సంవత్సరంలో అక్కడ ఉండే మత్తడి తెగిపోతే నాలుగు సంవత్సరాలు ఒక్క రూపాయి ఇవ్వలేదు, పట్టించుకోలేదు. M.K-Iలో అది పెట్టడం వల్ల ఇప్పుడు చింతల్‌బోరీ కింద రెండు పంటలకు సాగునీరు అందించడం జరిగింది. ఇప్పటికే ఖరీఫ్ పంట పండింది, రబీకి కూడా చింతల్‌బోరీ నుంచి సాగునీరు ఇవ్వడం జరుగుతున్నది.

**10.20 ఉ.** గౌరవ శాసనసభ్యులు శ్రీ గాదరి కిషోర్ కుమార్ జియోట్యాగింగ్ గురించి ఒక ప్రశ్న అడిగారు. మన రాష్ట్రం ఏర్పడేవరకూ చెరువుల పూర్తి వివరాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారు జెఎన్‌టియు సెమినార్ హాల్‌లో ఏ.ఈ నుంచి మొదలుకొని ఈ.ఎన్.సి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి 15 రోజుల్లో చెరువులకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని సూచించడంతో అప్పుడు చెరువుల సంఖ్య విషయంలో నిర్ధారణ వచ్చింది. ప్రజలందరికి చెరువుల సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని, చెరువుల ఆక్రమణలు, కబ్జాలు కాకుండా ఉండాలనే ఆలోచనతో చెరువులకు జియోట్యాగింగ్‌ను చేశాము. ఏ చెరువులో ఎంత నీరు ఉన్నది, ఎంత ఆయకట్టుకు నీరుందుతోందని, ఏ పంటలు పండుతున్నాయనే వివరాలు తెలుసుకునేందుకు ఈ మధ్య కాలంలో ఎన్ఆర్ఎస్‌సి ద్వారా ఇస్రోతో ఒక ఒప్పందాన్ని చేసుకున్నాము. ఈ విధమైన సమాచారాన్ని ఎన్ఆర్ఎస్‌సి ద్వారా ఇస్రోకు అందించినప్పుడు చెరువుల విషయంలో ఇంకా క్లోజ్ మానిటరింగ్ ఉంటుందని జియోట్యాగింగ్ విధానాన్ని తీసుకువచ్చాము. 36,911 చెరువులను ఇప్పటివరకు జియోట్యాగింగ్ చేశాము. రాబోయే పదిహేను రోజుల్లో అన్ని చెరువులను జియోట్యాగింగ్ విధానంలోకి తీసుకువచ్చి పూర్తి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాము. గొలుసు కట్టు చెరువులు, చెరువు పూడిక మట్టి ఉపయోగం, ఎఫ్.టి.ఎల్ మొదలైన ప్రశ్నలకు వ్రాత

పూర్వకసమాధానాన్ని తెలియజేస్తాము. పూడికమట్టి వల్ల ఒనగూరిన ప్రయోజనాలు ప్రజలందరికి విదితమే. ఈ సంవత్సరం రబీలో7.50 లక్షల ఎకరాలకు చెరువుల ద్వారా ఆయకట్టును ఇవ్వబోతున్నామని సంతోషంగా మీకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి గారు ఫేజ్–1 మరియు ఫేజ్–2లో ఎన్ని చెరువులకు ఎంత మొత్తం స్యాంక్షన్ ఇచ్చారనే విషయాలు అడిగారు. ఫేజ్–1లో 8165 చెరువులకు 2595 కోట్ల రూపాయలు మంజూరు చేసి 1249 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. ఫేజ్–లో 9113 చెరువులకు 3130 కోట్ల రూపాయలను మంజూరు చేశాము. ఫేజ్–2లో 1536 చెరువులను పూర్తయ్యాయి. వర్షాలు అధికంగా కురవడం వల్ల పనులు ఆగిపోయాయి. మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలో వర్షాలు లేకపోవడం వల్ల ఫేజ్–2పనులు కొనసాగుతున్నాయి. ఫేజ్–3కి సంబంధించి వర్షాలు కురిసిన జిల్లాల్లో పనులు తక్కువ మేరకు జరిగే అవకాశం ఉన్నందున వర్షాలు పడని జిల్లాలకు ఎలాంటి లిమిటేషన్ లేకుండా అధిక ప్రాధాన్యం ఇచ్చి పూర్తిస్థాయిలో పనులు చేపడుతాము. ములుగులో మరియు వరంగల్ జిల్లాలో తీసుకున్న చర్యల గురించి గౌరవ సభ్యులు శ్రీ వీరయ్య గారు అడిగారు. అవకతవకల గురించి మాకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. గౌరవ సభ్యులే మా దృష్టికి తీసుకువచ్చినప్పుడు వెంటనే విజిలెన్స్ టీములను పంపించి, సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి, చర్యలు తీసుకొని, రికవరీని కూడా ప్రతిపాదించాము. మేము ఎక్కడా కూడా అవినీతిని ప్రోత్సహించడం లేదు. గతంలో చెరువు పనులంటే బాక్స్ టెండర్లు, నామినేషన్ బేసిస్‌లో పనులు ఇచ్చేవారు కానీ ఈ రోజు ఆన్‌లైన్ ఈప్రొక్యూర్‌మెంట్ టెండర్ల ద్వారా పనులను పిలుస్తున్నాము. బిల్లుల రికార్డింగ్ మరియు పేమెంట్‌ను కూడా ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నాము. టోటల్‌గా ఆన్‌లైన్ చేసి ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాము. గౌరవ సభ్యుల దృష్టికి వచ్చిన సమాచారాన్ని మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. హైటెక్‌సిటి ఎన్–కన్వెన్షన్ సెంటర్ విషయాన్ని కూడా గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశం జిహెచ్ఎమ్‌సి పరిధిలో ఉంటుంది. జిహెచ్ఎమ్‌సి పరిధిలో ఉన్న 169 చెరువులపై పూర్తి అజమాయిషి జిహెచ్ఎమ్‌సికే ఉంటుంది. ఈ విషయాన్ని ఇంకో రూపంలో మునిసిపల్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకురండి. గౌరవ సభ్యులు ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకు వచ్చినందున ఈ అంశాన్ని జిహెచ్ఎమ్‌సి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే తగు చర్యలు తీసుకునే విధంగా చూస్తాము.

( అంతరాయం )

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, మాట్లాడటానికి నాకు ఒక అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : రేవంత్ రెడ్డి గారు మీరడిగిన అన్ని అంశాలు కవర్ అయ్యాయి. జిహెచ్ఎమ్‌సి పరిధిలో ఉన్నదనే విషయాన్ని కూడా మంత్రి గారు చెప్పారు. ఒక క్వశ్చన్‌కు 25 నిమిషాల సమయం పట్టింది.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జున సాగర్): అధ్యక్షా, ఈ విషయం రాష్ట్రం మొత్తానికి అత్యవసరమైనదిగా భావించి ఎక్కువ సేపు డిస్కషన్ అవసరమని మంత్రి గారే చెప్పారు. ఇప్పుడు అనుబంధ ప్రశ్నలు చాలా వేయాల్సినప్పటికి జవాబు ఇచ్చే సమయం, పరిస్థితి లేనందున షార్ట్ డిస్కషన్‌కు అనుమతి ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలియజేయండి. ప్రభుత్వం షార్ట్ డిస్కషన్‌కు అంగీకరించింది కావున మీరు ఆ విషయాన్ని అనౌన్స్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : షార్ట్ డిస్కషన్‌కు అనుమతి తెలియజేస్తున్నాను. షార్ట్ డిస్కషన్‌లో ఆ విషయాన్ని చర్చకు తీసుకుందాము.

## కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల హాస్టళ్లకు సన్న బియ్యం పథకం

ప్రశ్న నెం .2(1816)

సర్వశ్రీ గాదారి కిశోర్ కుమార్ (తుంగతుర్తి), గువ్వల బాలరాజు (అచ్చంపేట), చింత ప్రభాకర్(సంగారెడ్డి) మరియు రాథోడ్ బాపూరావు – గౌరవ నీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) గత సంవత్సరంలో పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు సన్న బియ్యం పథకం నుండి ప్రయోజనాలు పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత ;

(ఆ) సదరు పథకం కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత ;

(ఇ) కళాశాలలు, విశ్వ విద్యాలయ వసతి గృహాల విద్యార్థులకు పథకాన్ని విస్తరించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా :

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి ?

ఆర్థిక మరియు ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- అ) 2015-16 సంవత్సరంలో సన్న బియ్యం పథకం క్రింద 34319 పాఠశాలలలోని 29,86,010 మంది విద్యార్థులు, 3069 వసతి గృహాల్లోని 5,39,315 బోర్డర్లు లబ్ధిపొందారు.

ఆ) 2015-16 సంవత్సరానికి సదరు పథకం కోసం రూ.662.23 కోట్లను ఖర్చు చేయడమయింది.

ఇ & ఈ) ప్రస్తుతానికి సన్న బియ్యం పథకం క్రింద 1,35,293 మంది కళాశాల విద్యార్థులను అదనంగా వర్తింపు చేయడమవుతున్నది.

శ్రీ గాదారి కిషోర్ కుమార్ : అధ్యక్షా, ప్రపంచంలో చాలా విలువైనది మరియు అసలైన గొప్ప సంపద మానవ సంపద. బంగారు తెలంగాణలో ఎవరైతే భాగస్వాములు కావాలో ఆ తరాలను పటిష్టంగా ముందుకు తీసుకు వెళ్లాలంటే వారికి పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకమైన నిర్ణయం తీసుకొని ముందుకు వచ్చిన విషయం మనందరికి తెలుసు. మంత్రి వర్యులు చెప్పినట్లుగా ఈ కార్యక్రమం మంచిగా పనిచేస్తోంది. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జూనియర్ కళాశాలలకు మరియు డిగ్రీ కళాశాలలకు సంబంధించినటువంటి విద్యార్థులందరికి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సన్నబియ్యం అంశం పరిశీలనలో ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా దాదాపు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, రెసిడెన్షియల్ మరియు మోడల్ స్కూల్స్‌లో ఈ పథకం చాలా గొప్పగా ఇంప్లిమెంట్ అవుతోంది. కానీ గతంలో 16 రకాలకు సంబంధించిన సన్న బియ్యాన్ని తీసుకునే వెసులుబాటుని డిపార్ట్‌మెంట్ నుంచి కలిపించడం వల్ల నాసిరకంగా ఉండేటువంటి నెల్లూరు సన్నలు మొదలైన రకాల బియ్యాన్ని చాలా వరకు తీసుకొని అక్కడి అధికారులు, కాంట్రాక్టార్లు ఈ పథకాన్ని కొద్దిగా పక్కదోవ పట్టించే విధంగా చేశారు. కావున, వీటిని మూడు రకాలకు పరిమితం చేస్తూ ప్రకటన చేసినట్లుగా గతంలో చూశాము. ఆ మాట వాస్తవమేనా? దానికి సంబంధించిన సమగ్ర వివరణ కూడా తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. యూనివర్సిటీల్లో కూడా సన్న బియ్యాన్ని ఇస్తామని గతంలో ప్రకటించిన విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు మరియు యూనివర్సిటీల్లో దళిత బడుగు వర్గాలే వారే అధికంగా చదువుతున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వ పాఠశాలలు కాకుండా ప్రైవేట్ పాఠశాలలకు టిఫిన్ బాక్సులు తీసుకొని వెళ్లి చదువుకునే విద్యార్థులు చాలా తక్కువ మంది ఉన్నారు.

10.30 ఉ. సన్న బియ్యాన్ని మరియు పిడియస్ బియ్యాన్ని ఒకే చోట స్టోర్ చేయడం వలన రెండు రకాలు కలిసిపోయి విద్యార్థులకు సరఫరా అయిపోతున్నాయి కాబట్టి, సివిల్ సప్లైస్ గోదాముల్లో సన్న బియ్యానికి ప్రత్యేక గోదాములు ఏర్పాటు చేయడమే కాకుండా నిర్వహణ విషయంలో కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటే బాగుంటుంది. సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్న సందర్భంలో స్కూళ్లలోను, హాస్టళ్లలోను విద్యార్థుల సంఖ్యను ఎక్కువ చూపిస్తూ సన్న బియ్యాన్ని ప్రక్క దోవ పట్టించే పరిస్థితి కనిపిస్తోంది. ఆన్ లైన్ విధానం ద్వారా ఎంత మంది విద్యార్థులు ఉన్నారనే విషయం తెలిస్తే సన్న బియ్యం ఇచ్చే భారం ప్రతి నెలా ప్రభుత్వానికి తగ్గే అవకాశం ఉంటుంది. 100 మంది విద్యార్థులను చూపిస్తూ 80 మంది విద్యార్థులకు మాత్రమే అన్నం పెడుతున్నారు. మిగిలిన 20మందికి సంబంధించిన సన్న బియ్యాన్ని ప్రక్క దోవ పట్టిస్తున్నారు కాబట్టి, ఈ విషయమై మంత్రిగారు సరైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా దుర్వినియోగానికి, సరఫరాకు సంబంధించి క్రొత్తగా వచ్చిన కమీషనర్‌గారి ఆధ్వర్యంలో ఉక్కు పాదం మోపే దిశలో ప్రభుత్వం ముందుకు పోతోంది. అయినప్పటికీ ఆన్‌లైన్ విధానంలో గాని, సన్న బియ్యం సరఫరా విషయంలో గాని తగు చర్యలు తీసుకుని విద్యార్థులకు లాభదాయకంగా ఉండే విధంగా జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో సన్న బియ్యాన్ని ప్రవేశ పెట్టి ముందుకు తీసుకుపోతే తెలంగాణ విద్యార్థులకు మేలు జరుగుతుందని తమరి ద్వారా మంత్రిగారికి తెలుపుతున్నాను.

శ్రీ గువ్వల బాల రాజు : అధ్యక్షా, సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం పెట్టడం ద్వారా అటెండెన్స్ ఎంత వరకు పెరిగింది, పాఠశాలల్లో, కళాశాలల్లో ఉత్తీర్ణత ఏ విధంగా ఉంది, ప్రభుత్వం సన్న బియ్యం పథకం ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ప్రసంశను దృష్టిలో పెట్టుకుని అన్ని విద్యా సంస్థల్లో సన్న బియ్యం పథకాన్ని తీసుకువస్తామని చెప్పడం జరిగింది. ఈ సన్న బియ్యం పథకం అమలవుతోందా, అమలు కాకపోతే దీనికి సంబంధించిన వివరాలు తెలియపరచాలని కోరుతున్నాను. సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం పెట్టడం వలన ప్రభుత్వానికి పెరిగిన భారం ఎంత, ఆర్థిక పరమైన ఇబ్బందులేమి ఉన్నాయో తెలియపరచాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ చింత ప్రభాకర్ : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి., బి.సి హాస్టళ్ల సంఖ్య ఎంత, విద్యార్థులకు సంబంధించిన సంఖ్య ఎంత, సన్న బియ్యంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్న సందర్భంలో హాస్టళ్లలో మిగిలిన బియ్యాన్ని అక్రమంగా తరలించినవారిపైన కేసులు ఏమైనా పెట్టగలిగారా, ఈ విషయమై ఎంత రికవరీ చేయగలిగారు, మధ్యాహ్న

భోజనానికి సంబంధించి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారి సహకారాన్ని అందిస్తున్న సందర్భాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు తెలపాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొట్ట మొదటి సంవత్సరమే గౌరవ ముఖ్యమంత్రి గారు సంక్షేమాన్ని రివ్యూ చేస్తున్న సందర్భంలో గవర్నమెంట్‌స్కూళ్లలో మరియు హాస్టళ్లలో చదివిన పిల్లలందరూ అణగారిన వర్గాల పిల్లలే, వారి అభివృద్ధి జరగకుండా బంగారు తెలంగాణను సాధించలేమనే గొప్ప కాన్సెప్ట్‌తో ఎన్ని వందల కోట్ల రూపాయలైనా ఖర్చు పెట్టి మన ఇళ్లలో పిల్లలు ఏ అన్నం తింటున్నారో విద్యార్థులకు కూడా అదే రకమైన అన్నం పెట్టాలనే సంకల్పంతో 2015 జనవరి నుండి సన్న బియ్యం కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. 34వేల స్కూళ్లలో 29.86లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్నం పూట భోజనం పెడుతున్నాము. ఇది వరకు 8వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 150గ్రాములు, 8 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 170గ్రాముల బియ్యం అనే ఆంక్షలు ఉండేవి. ఎదిగే పిల్లలు కాబట్టి, కడుపు నిండా అన్నం పెట్టండి ఆంక్షలు వద్దు అని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినందున పిల్లలు ఎంత బియ్యం తింటే అంత బియ్యం సరఫరా చేస్తున్నాము. ముస్లిం మైనారిటీ స్కూళ్లు, బిసి రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ స్కూల్ హాస్టళ్లతోబాటు 6లక్షల మంది విద్యార్థులకు సన్న బియ్యం కార్యక్రమాన్ని అందిస్తున్నాము. మొట్టమొదటి సారిగా బియ్యానికి టెండర్లు పిలిచినప్పుడు సన్నాలు అనే 8రకాల బియ్యాన్ని తీసుకోవడం జరిగింది. కాని ప్రస్తుతం బిపిటి 5204 వెరైటీ, సన్న మసూరు, సోనా మసూరు అనే మూడు రకాల బియ్యాన్ని మాత్రమే తీసుకున్నాము. వేర్వేరు రకాల బియ్యం తీసుకుంటుంటే చూడడానికి సన్నగానే ఉంటున్నాయి కాని, అన్నం వండిన తరువాత దొడ్డుగా ఉంటుంది కాబట్టి, గతంలో ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రొక్యూర్‌మెంట్‌లో మూడు రకాల బియ్యాన్ని తీసుకున్నాము. హాస్టళ్లు గాని, స్కూళ్లు గాని గౌరవ సభ్యులు సందర్శించినప్పుడు ఎక్కడైనా బియ్యానికి సంబంధించిన లోపం కనిపించినప్పుడు బ్యాగ్ మీద సరఫరా చేసిన వారి వివరాలు చూసి చెప్పగలిగితే తగిన చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. సన్న బియ్యం అమలు విషయమై అక్రమాలకు పాల్పడిన వారిపై ఉక్కు పాదం పెట్టి అణచివేసే ప్రయత్నం చేస్తాము తప్ప ఉపేక్షించే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులు కూడా పేదవారే వారికి కూడా మధ్యాహ్న భోజనం పెట్టాలని సభ్యులు కిషోర్ గారు కోరారు. ఈ విషయమై పరిశీలించమని గతంలోనే విద్యాశాఖకు చెప్పడం జరిగింది. విద్యాశాఖ నుండి జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం పెట్టాలనే ప్రతిపాదన వస్తే గనక సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ తప్పకుండా బియ్యాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉంది. డిగ్రీ కాలేజీల విషయం కూడా పరిశీలనలో ఉంది. ఈ రాష్ట్రంలో 11 విశ్వ విద్యాలయాలు ఉన్నాయి, వాటిలో 44వేల మంది విద్యార్థులు ఉన్నారు. వారికి కూడా సన్న బియ్యాన్ని అందించే ప్రతిపాదన ఉంది. సభ్యులు కిషోర్ గారు కోరినట్లుగా ఇవన్నీ పరిశీలనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

సన్న బియ్యం ప్రవేశ పెట్టిన తరువాత విద్యార్థుల శాతం పెరిగిందా అని సభ్యులు ప్రభాకర్ గారు అడిగారు. దీనికి సంబంధించిన సమాచారం విద్యాశాఖ వద్ద ఉంది. సన్న బియ్యం ప్రవేశ పెట్టిన తరువాత ప్రభుత్వ పాఠశాలల్లో అన్నం తినే శాతం మాత్రం పెరిగింది. గతంలో అన్నం అంతా చెత్త కుండీలో పడేసేవారు ప్రస్తుతం ఒక్క మెతుకు కూడా వేస్ట్ కాకుండా ప్రతి బియ్యపు గింజ పిల్లలు తినే పరిస్థితి వచ్చింది.

డా. జి. చిన్నా రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, సివిల్ సప్లైస్‌కి సంబందించిన రైస్ ప్రొక్యూర్‌మెంట్ కూడా గౌరవ మంత్రి గారే చూస్తున్నారు కాబట్టి, సన్న బియ్యం ఇచ్చే వడ్లు సోనా మసూరి, సాంబా మసూరి తెలంగాణ మసూరి, ఆర్ అండ్ ఆర్ 15048 రకం బియ్యాన్ని రూ.18వందలకు కొంటామని మాట ఇచ్చినప్పటికీ ప్రస్తుతం రూ.1500 కన్నా ఎక్కువగా ధర రావడంలేనందున పై రకాల వడ్లను రూ.18వందలకు కొనుగోలు చేయాలని గౌరవ మంత్రిగారికి నా విజ్ఞప్తి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, 34వేల స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం క్రింద సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. కానీ, మెదక్ జిల్లాలో లక్షమంది విద్యార్థులకు హరే రామ హరే కృష్ణవారు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం మనం సప్లై చేస్తున్నామా లేక వారే పెడుతున్నారా?

**10.40 ఉ.** హైదరాబాద్ సిటీలో చాలా చోట్ల నంది ఫౌండేషన్ వారు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భోజనాన్ని పెడుతున్నారు. ఆ బియ్యాన్ని ప్రభుత్వం సప్లై చేస్తోందా, వారే తెచ్చుకుంటున్నారా, గతంలో హరే రామ హరే క్రిష్ణ, నంది ఫౌండేషన్ వారు దొడ్డు బియ్యంతో భోజనాన్ని పెట్టారా, లేక సన్నబియ్యం పెట్టకుండా ముతక బియ్యం పెట్టారా, లేక కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత నుంచి సన్నబియ్యాన్ని వాడుతున్నారా, అనే విషయాలను తెలియచేయాలని మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, గోడౌన్‌లల్లో నిల్వ పద్ధతులపై రివ్యూ చేశాము. గతంలో ఉన్న సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్, ప్రస్తుతం ఉన్న సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ వేరు. గోడౌన్‌లల్లో ఎక్కడెక్కడ గింజలను స్టాక్ ఉంచినప్పుడు పాడయ్యే సందర్భాలున్నాయో, వాటిని మార్చివేసి కొత్త గోడౌన్‌లకు మార్చుకుంటున్నాము. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి మండలంలో గోడౌన్‌లను నిర్మించుకునే స్థలం ఉంది. కనుక రాబోయే కాలంలో ఒక గింజ కూడా పాడుకానివ్వకుండా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నాము.

గౌరవ సభ్యులు కిషోర్ గారు పదవి విరమణ పొందిన ఉద్యోగులు మాత్రమే ఈ గోడౌన్‌లల్లో పర్యవేక్షణ చేస్తున్నారని, దాని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. తప్పకుండా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు వడ్ల విషయమై ప్రస్థావించారు. కేంద్ర ప్రభుత్వం ఎమ్ఎస్‌పిని నిర్ణయిస్తుంది. దొడ్డు రకాన్ని మాత్రమే సూపర్ ఫైన్ ఫస్ట్ గ్రేడ్‌గా మరియు సన్న బియ్యాన్ని సెంకండ్ గ్రేడ్‌గా గుర్తిస్తుంది. ఫస్ట్ గ్రేడ్‌గా గుర్తించే దొడ్డు బియ్యానికి ఎమ్ఎస్‌పి 1510 రుపాయలుగా, ఇతర సన్నబియ్యం రకాలకు ఎమ్ఎస్‌పి 1470 రూపాయలుగా నిర్ణయిస్తారు. గౌరవ ముఖ్య మంత్రిగారు పిలిచి మాతో మాట్లాడినప్పుడు వర్షాలు బాగాపడి మంచిగా పంటలు పండినందున సన్నబియ్యం ధర మంచిగా ఉండేవిధంగా ప్రయత్నించమని కోరగా, మా శాఖకు సంబంధించిన విషయం కాకపోయినా, ఎమ్ఎస్‌పి ఆపరేషన్స్ కోసం రూ.1470 లోపు గనక వడ్ల తడలు వచ్చినప్పుడు ఇంటర్‌వీనై కొనే ఆస్కారం ఉంటుంది తప్ప, రూ.1470పైబడి ఉన్నప్పుడు కొనే ఆస్కారం లేదు. మనకు లక్షా ముప్పై వేల నుంచి నలభైవేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కావాలి. బిపిటీలో 5204, సోనామసూరి సన్నబియ్యంలో మూడు రకాలల్లో 17శాతం మయిశ్చరైజర్ ఉంటే తప్పకుండా రూ.1800 కొంటామని ప్రకటించి వాటిని ప్రభుత్వం కొంటున్నది. ఆర్అండ్ ఆర్ (రాఘవేంద్ర) రకం బియ్యం చూసేందుకు బాగుంటుంది, కాని వండినప్పుడు దొడ్డుగా తయారవుతున్నాయి. గతంలో సన్నబియ్యం కొని వండినప్పుడు దొడ్డుగా అవుతున్నాయి. కనుక రూ.1650 నుంచి రూ.1800 వరకు సన్నబియ్యం కొంటున్నాము. కమీషనర్, ఛైర్మన్‌లు రైస్ మిల్లర్స్‌తో మాట్లాడి రైతాంగానికి సన్నబియ్యానికి మంచి ధర వచ్చే విధంగా చేశాము. బాధ కలిగించే అంశమేమంటే, మేము బాధ్యతల నుంచి పారిపోయినట్టుగా ధర్నాలు చేస్తున్నారు. రేటు 1475రూపాయల పైన ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏ మానవీయ కోణంలో కొంటున్నదో గమనించాల్సింది పోయి, వీటిని కూడా రాజకీయాలకోసం వాడుకుంటే ఎలా అధ్యక్షా. తెలియని వారికి తెలపాలి కాని, గతంలో అధికారంలో ఉన్న పార్టీలు రాజకీయాన్ని చలాయించిన పార్టీలు ఇటువంటి దుర్మార్గాలకు పడిగట్టడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. తప్పకుండా అన్ని జిల్లాల్లో సన్న బియ్యంలోని వెరైటీలను అందచేసే విధంగా చర్యలు చేపడతాము. ప్రభుత్వం రైతాంగానికి మంచి గిట్టుబాటు ధర కలిగించడం కోసమే ఉంది తప్ప, రైతాంగానికి ఎక్కడ ఇబ్బందులు కలిగినా ఉపేక్షించేది లేదని తెలియచేస్తున్నాను.

నంది ఫౌండేషన్ మరియు ఇతరత్రా వాటికి ప్రభుత్వ పరంగా బియ్యాన్ని ఎక్కడా అదించడం లేదు. ఆ బియ్యాన్ని వారు ఉదారంగా సిఎస్ఆర్‌కె పథకం క్రింద చేస్తున్న కార్యక్రమం తప్ప ప్రభుత్వ పరంగా ఆ సంస్థలకు సన్నబియ్యాన్ని అందించడం లేదు.

## ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఆసుపత్రులు

ప్రశ్న నెం. 3 (1899)

సర్వశ్రీ తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి) జీవన్ రెడ్డి తాటిపర్తి, (జగిత్యాల), శ్రీమతి డి.కె.అరుణ, (గద్వాల్), డా.జి. చిన్నారెడ్డి, శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ (అలంపూర్):– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఆరోగ్యశ్రీ పథకం క్రింద చికిత్స పొందడానికి జాబితాలో చేర్చిన ఆసుపత్రుల సంఖ్య ఎంత;

ఆ) అనేక ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పథకం క్రింద చికిత్సను నిలిపివేసినందున, అధిక పెండెన్సీ కారణంగా వేలాదిమంది పేదరోగులకు ఇబ్బంది కలుగుతున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, అందుకుగల కారణాలు, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి.లక్ష్మారెడ్డి):–**అ) జాబితాలో చేర్చిన మొత్తం ఆసుపత్రుల సంఖ్య 322.

ఆ)లేదండీ.

ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. రాంమోహన్ రెడ్డి: అధ్యక్షా, గతంలో ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ పార్టీ హయాంలో దివంగతనేత డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు పేద ప్రజల గుండెచప్పుడు తెలుసుకుని ప్రారంభించిన కార్యక్రమం. అనారోగ్యం పాలైన పేదవాడు ఆసుపత్రికి వెళ్లినప్పుడు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది దేవుళ్లాలా కనిపిస్తుంటారు. అటువంటి

పేదవారి గుండెలు ఆగిపోవద్దని, వీరికి ఎటువంటి జబ్బులు వచ్చినా ఒక్క రూపాయి లేకుండా, తెల్లరేషన్ కార్డును చూపించి ఏ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లినా వైద్యం చేయించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్పించడం జరిగింది. కాని 133 రోగాలను ఆ జాబితాలో నుంచి తొలగించడం జరిగింది. కాని నేడు ఈ రోగాలకు సంబంధించిన చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయాలని ప్రభుత్వం నిర్ణయించి కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ బాధ్యతలను అప్పచెప్పారు. కాని ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి వెలుపల స్పెసిఫికేషన్స్ ప్రకారం ఎక్విప్‌మెంట్ కొన్నప్పుడు రూ.20కోట్లు అవినీతి జరిగిందని దీని నిమిత్తమై కమిటీని ఏర్పాటు చేసి సంవత్సర కాలం గడిచినా దానిపై తీసుకున్న నిర్ణయం రాలేదు. స్పెసిఫికేషన్స్‌లో ఒకటి ఉంటే క్యాన్సర్‌కి సంబంధించిన ఎక్విప్‌మెంట్లు సరిగా లేవు. క్యాన్సర్‌కి సంబంధించిన నిధులు దుర్వినియోగం అయినా కూడా చర్యలు తీసుకోలేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్రైవేట్ ఆసుపత్రులకు డబ్బులు చెల్లించే వాటిని చెల్లించని మూలంగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల వారు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులు సమ్మె చేసినందున చాలా మంది చనిపోవడం జరిగింది. గతంలో కాంగ్రెస్ హయాంలో చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ అందించాము. ఆరోగ్య శ్రీ కేర్ ట్రస్టు ద్వారా పేమెంట్ చేస్తున్నారా, లేదా డైరెక్ట్‌గా ప్రభుత్వమే పేమెంట్ చేస్తుందా అనే విషయాన్ని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందన్న విషయాన్ని ఆలోచించాలి. శాసనసభకు సంబంధించిన జర్నలిస్టు కార్పొరేట్ హాస్పిటల్‌కి వెళ్లినా అక్కడ వైద్యం చేయడం లేదని, నిన్న శ్రీనివాస్ అనే టివి5 రిపోర్టర్ వారి తండ్రి లక్ష్మణరావు గారికి ఆరోగ్యం బాగాలేకపోతే వైద్యం చేయించడానికి ఇచ్చిన హెల్త్‌కార్డ్స్ పనిచేయడం లేదని తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ఎవరికీ వైద్యం అందలేదని తెలియచేస్తున్నాను. జిల్లాలో గల జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వం ఇవ్వలేదని తెలియచేస్తున్నాను. కనుక ప్రైవేట్ హాస్పిటల్స్‌కు నిధులను సకాలంలో చెల్లించకపోతే పేదవారు గుండెలు ఆగిపోయి చనిపోతున్నారు. గతంలో ఆరోగ్య శ్రీ కార్డుపై రాజీవ్‌గాంధీ గారి బొమ్మ ఉండేది, దానిని తొలగించేశారు. ఈ రోజు ఏ దినపత్రికను చూసినా గాంధీ ఆసుపత్రి లోపల ఆరు సంవత్సరాల చిన్నారి పాపకి పురుగుల మందు కలిసిన సెలైన్ ఎక్కించినందున మృతి చెందిన విషయాన్ని గమనిస్తే, వైద్యం ఏ రకంగా పడకేసిందన్న విషయాన్ని గమనించవచ్చు. ధనిక తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలు ఇవేనా?

(కొంతమంది టిఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

పేదవారు ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఆరోగ్య మిత్ర కార్యకర్తలు వారికి వైద్యం చేయించి, వేరే ఊరి వారైతే బస్సు ఛార్జీలను గత కాంగ్రెస్ పార్టీ హయాంలో చేయడం జరిగింది. సోనియా గాంధీ గారి భర్త రాజీవ్ గాంధీ గారు మనం దేశం కోసం ప్రాణ త్యాగం చేశారు.

(మైకు కట్ చేయబడింది.)

10.50 ఉ. మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులందరికి మనవి చేస్తున్నాను. ప్రశ్నోత్తరాల గురించి బిఏసిలో చర్చించడం జరిగింది. ప్రశ్న, రూపకంలో జవాబు సూటిగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాము. జీవన్ రెడ్డిగారు మీరు అడగాలనుకున్నది సూటిగా అడగండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, సమాజంలోని నిరుపేద వర్గాల వారికి, ఆర్థికంగా దిగువన ఉన్నటువంటి కుటుంబాలకు చెందిన వారికి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి సేవలు అందిస్తున్నటువంటి కొన్ని ఆసుపత్రులకు సంబంధించిన బిల్లులను ఇప్పటివరకు చెల్లించలేదు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులకు రాజీవ్ ఆరోగ్య శ్రీ సేవలు అందించినటువంటి సేవలకు గాను రూ.330కోట్లు వారికి రావలసి ఉంటే, అందులో రూ.100కోట్లు మాత్రమే చెల్లింపచేసినట్లు పత్రికల్లో వచ్చింది. ఇంకా రూ.230కోట్లు చెల్లించవలసి ఉన్నది. నిమ్స్ ఆసుపత్రి గురించి చెబుతాను. నిమ్స్ ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రిగా భావిస్తాము. అటువంటి నిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలకు గాను, నేను స్వయంగా ఆసుపత్రికి రోగిని తీసుకెళ్లాను అప్పుడు అక్కడి సిబ్బంది నాతో దాదాపు రూ.100కోట్లు బకాయిలు నిమ్స్ ఆసుపత్రికి వచ్చేవి ఉన్నాయని, మీరు శాసనసభ్యులు కాబట్టి సభలో ఈ అంశాన్ని లేవనెత్తి మాకు రావలసినటువంటి బకాయిలను చెల్లిస్తే మేము ఇంకా మెరుగైనటువంటి సేవలు అందిస్తామని చెప్పారు. నిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం లేదు. ఉస్మానియా, గాంధీ వంటి ఆసుపత్రిలో ప్రభుత్వమే పూర్తి స్థాయిలో మెరుగైనటువంటి వైద్యాన్ని అందిస్తే బాగుంటుంది. గతంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు ఉంటే ఎంత నిరుపేద వర్గాల వారికి అయిన ఆత్మ విశ్వాసం ఉండేది. ఇప్పుడు ఏ కార్డు ఉన్నా, స్వయంగా డబ్బులు తీసుకొని వెళ్లినా కూడా పూర్తి వైద్యం అందడం లేదు. గౌరవ మంత్రిగారు చర్యలు చేస్తున్నప్పటికి, దాని ఫలితం మాత్రం శూన్యంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా క్లారిటీ ఇవ్వండి. రాజీవ్ ఆరోగ్య శ్రీ కి సంబంధించి ఈ

రాష్ట్రం ఏర్పడిన జూన్ 2,2014 నుంచి మనం చెల్లించిన నిధులు ఎన్ని, 2016-2017 సంవత్సరానికి చెల్లించిన నిధులెన్ని, అందులో ఎంత చెల్లించవలసి ఉన్నది, ఎంత చెల్లించవలసి ఉన్నదో తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా నిమ్స్ ఆసుపత్రికి చెల్లించవలసిన బిల్లులు ఎన్ని, ఎన్ని చెల్లించారు, ఎన్ని పెండింగులో ఉన్నాయో సభకు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. రాజీవ్ ఆరోగ్య సేవలను ఎంత మెరుగ్గా పేద ప్రజానికానికి అందించ గలిగితే అంత త్వరగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వాలు అవలంభించినప్పటికి తదుపరి వచ్చిన ప్రభుత్వమే బాధ్యతగా వాటిని కొనసాగించాలి. గౌరవ మంత్రిగారు ఈ విషయాలపై పాజిటివ్‌గా స్పందించి, నేను అడిగిన వివరాలన్ని ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి డి.కె.అరుణః అధ్యక్షా, ఆరోగ్య శ్రీ పథకం 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే గొప్ప లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించింది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించడం లేదు. ఆరోగ్య శ్రీ ద్వారా సరిగా వైద్యం అందక అనేక మంది రోగులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రజలు, గద్వాల్, అలంపూర్, వనపర్తి, కొల్లాపూర్ ప్రజలు వైద్యం కోసం పెద్ద ఎత్తున కర్నూలుకు వెళుతున్నారు. అక్కడ అన్ని వ్యాధులకు ఆరోగ్య శ్రీ పథకం వర్తించడం లేదు. అందువలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ జిల్లాల వారికి హైదరాబాద్ దూరం కాబట్టి, హైదరాబాద్‌కి వైద్యం కోసం రాలేకపోతున్నారు. ఈ విషయంలో మంత్రిగారు చర్యలు తీసుకొని, అన్ని ఆసుపత్రుల్లో ఈ ఆరోగ్య శ్రీ పథకం వర్తించే విధంగా చూడవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా చాలా మంది రోగులు నిమ్స్‌లో తక్కువ ఖర్చుతో వైద్యం దొరుకుతుందని అక్కడకు వస్తున్నారు. కర్నూలు ఆసుపత్రి వారు వారి వల్ల కాకపోతే, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేసి పంపించినప్పుడు అటువంటి సమయంలో అక్కడ వెంటిలేటర్ లేదని, వెంటిలేటర్‌కోసం వెయిట్ చేస్తూ అక్కడే ఉంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొంత మంది ప్రాణాలు కోల్పోతున్నారు. నిమ్స్‌లో కూడా పేదవారికి వచ్చే అన్ని రోగాలకు కార్డు ద్వారా వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

11.00 ఉ.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, వనపర్తి కేంద్రంగా ఈ మధ్యనే వనపర్తి జిల్లాను ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తిలో ఉన్న ఏరియా ఆసుపత్రి బోర్డు మార్చి జిల్లా ఆసుపత్రిగా బోర్డు పెట్టినా సౌకర్యాలు ఏ మాత్రం పెరగలేదు. ఈరోజు ఆ ఆసుపత్రి యొక్క హెచ్.డి.ఎస్. ఛైర్మన్‌గా ఏ మాత్రం కూడా ఆదాయం లేనటువంటి ఆసుపత్రిలో కనీస వసతులు ఏర్పాటు చేయాలంటే చాలా కష్టమైన పని అవుతోంది. ఈనాడు కొత్తగా ఏర్పడిన జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో ఉండే ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీని కనుక వర్తింపచేస్తే కొంతైనా వారికి ఆదాయం రావడానికి, ప్రభుత్వం నుంచి డబ్బు రావడానికి ఆస్కారం ఉంటుంది. పెద్దలు జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు రూ.320 కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.100 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇంకా రూ.220 కోట్లు ఇవ్వలేదన్నారు. ఆ విధంగా కాకుండా బకాయిలన్నీ చెల్లించి ఈ కొత్త ఆసుపత్రులకు కొత్తగా జిల్లా కేంద్రంలో ఉండే ఆసుపత్రులకు ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్‌ః సంక్షేమానికి పరిపూర్ణమైనటువంటి అర్థాన్నిచ్చే పథకం ఏదైనా ఉందంటే అది బీదల ఆరోగ్యానికి సంబంధించినటువంటి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం. ఎన్నో కార్యక్రమాలను రద్దు చేస్తున్నప్పటికీ ఆరోగ్యశ్రీని కొనసాగిస్తున్నారు చాలా సంతోషం. బకాయిల విషయంలో గాని నాన్ లోకల్ విషయంలో ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్టుగా అలంపూర్, కోదాడ, ఖమ్మం జిల్లాకు సంబంధించి కొన్ని నియోజక వర్గాలలోని వారికి దశాబ్దాలుగా పక్క రాష్ట్రాలలోని పెద్ద నగరాలలో ఉన్న పెద్ద ఆసుపత్రులకు వెళ్ళే అలవాటు ఉన్నందున అటే వెళుతున్నారు. కర్నూలు జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆరు నెలలు కొనసాగించిన తరువాత పథకాన్ని రద్దు చేయడంతో ఆ పరివాహక నియోజక వర్గ ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి దాన్ని కొనసాగించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. రూ.250 కోట్లు బకాయిలు అంటున్నారు. స్టాఫ్ విషయంలో ఆరోగ్యానికి సంబంధించి మనం ఎన్ని లక్షలు కేటాయించినా తప్పు లేదు. వందల వేల కోట్ల రూపాయలు ఆన్‌లైన్‌లో ఎక్కడెక్కడో పెద్దపెద్ద కాంట్రాక్టర్లకు వెళుతున్నాయి. బీదలకు ఆరోగ్యాన్నిచ్చే ఈ సంక్షేమ కార్యక్రమం పరిపూర్ణమైనటువంటి ఆరోగ్య తెలంగాణను తయారు చేయడానికి ఆసుపత్రుల్లో కావాల్సినటువంటి స్టాఫ్ రిక్రూట్‌మెంట్ గాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని లేకపోవడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఎన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నారు, ఎన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని తీసేశారనే విషయాలు తెలియజేస్తే అందరు ప్రజాప్రతినిధుల ద్వారా ఆయా ప్రాంతాల్లో మీ నియోజకవర్గాల్లోని ఈ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ఉందనే సమాచారం తెలిపితే దాని వల్ల బీద ప్రజలు సులువుగా ఆరోగ్యశ్రీ ఉన్న

ఆసుపత్రులకు వెళ్లి ఖర్చుల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంది. కాబట్టి దానికి సంబంధించి టేబుల్ తయారు చేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. వందకు పైగా రోగాలను ఈ ఆరోగ్యశ్రీ లిస్ట్ నుంచి తీసేశారని తెలుస్తోంది. అది చాలా బాధాకరం ఎందుకంటే ఆరోగ్యశ్రీ బీదలకు సంబంధించిన కార్యక్రమం కనుక తీసేసిన వంద రోగాలను తిరిగి ఆరోగ్యశ్రీ లిస్ట్‌లో చేర్చి ఆసుపత్రుల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచడానికి నిధులు వెచ్చించాల్సిందిగా కోరుతున్నాను. శాసనసభ సమావేశాలు అయ్యేలోపల గౌరవ మంత్రి గారు మేము అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తారనుకుంటూ కర్నూలులో రీఇంబర్స్‌మెంట్ ఇస్తారా లేదా క్యాటగిరిగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. కొత్తజిల్లాల్లో ఏయే ఆసుపత్రుల్లో ఈ ఆరోగ్యశ్రీ కొనసాగుతోందో చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్గొండ): మీ ద్వారా ఆరోగ్య శాఖ మంత్రి గారికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆరోగ్యశ్రీ క్రింద ఎన్ని హార్ట్ ఆపరేషన్స్ టేకప్ చేశారు. ముఖ్యంగా ఈరోజు కార్పొరేట్ హాస్పటల్స్ అయినటువంటి యశోద, అపోలో, కామినేని మొదలైన హాస్పటల్స్‌లో ఆరోగ్యశ్రీ అంగీకరిస్తున్నారా లేదా అనే విషయం మీరు తెలుసుకోవాలి. బకాయిలున్నందున ఇకమీదట మేము చేయమని వారు చెబుతున్నారు. వచ్చేవన్నీ కూడా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌కు సంబంధించి అవే హాస్పటల్స్‌కు వస్తున్నాయి. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఎక్కడ కూడా హార్ట్‌కు సంబంధించి కాని, న్యూరోకు సంబంధించి కాని ఆపరేషన్స్ జరగడం లేదు. హార్ట్‌ఎటాక్‌లు వచ్చినా ఆక్సిడెంట్లైనా హైదరాబాద్‌కు తీసుకురావాలి. కిడ్నీకి సంబంధించి డయాలసిస్ జిల్లా ఆసుపత్రుల్లో ఎక్కడ స్టార్ట్ కాలేదు. ప్రభుత్వాలు ఎప్పుడైతే చదువుకు, ఆరోగ్యానికి ప్రాముఖ్యత నిస్తాయో ఆ ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుంది. పేదవారికి న్యాయం చేసిన వారౌతారు. మీరు రెండింటిని కూడా అశ్రద్ధ చేస్తున్నారు. కె.జి. టు పీ.జి. అన్నారు విద్యను మొత్తం ప్రైవేటైజేషన్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఆరోగ్యశ్రీ పథకం కార్యక్రమాన్ని 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారు ఒక డాక్టర్‌గా ఆలోచించి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. అమెరికా లాంటి దేశంలో కూడా 2010వ సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. కాని మన దగ్గర కార్పొరేట్ హాస్పటల్స్ స్ట్రైక్ చేయడం, ఆరోగ్యశ్రీని బంద్ చేయడం మంచి పద్ధతి కాదు. ప్రాణం పోయిన తరువాత తిరిగి తీసుకురాలేము. డబ్బున్న వారికి ఎలాంటి జబ్బులొచ్చినా నయం చేసుకుంటారు. కాని పేదవాడికి గుండె జబ్బు వస్తే నాలుగు లక్షల రూపాయలు అప్పు దొరక్క చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులను మార్చాలి. 80 కిలో మీటర్లు నేషనల్ హైవే నల్గొండ జిల్లాలో ఉంది. 2014వ సంవత్సరంలో ప్రభుత్వం వచ్చిన కొత్తల్లో నల్గొండ హైవే ఎక్కువగా ఉండి ఎక్కువ ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని నేను వెళ్లి ముఖ్యమంత్రి గారిని కలిసి విషయం చెబితే వారు మెడికల్ కాలేజ్ కు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ని నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేస్తామని, స్వయాన ఆర్డర్ ఇవ్వడం జరిగింది. కలెక్టర్‌కు నా ముందే ల్యాండ్ విషయమై ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభం కాలేదు. దాని గురించి ఆలోచించాలని ముఖ్యమంత్రి గారిని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్): ఆరోగ్యశ్రీకి ప్రాధాన్యమున్న విషయం అందరు గుర్తించారు. ఆరోగ్యశ్రీ పేదల పాలిట వరము. ఆరోగ్యశ్రీకి సంబంధించి కొన్ని రోగాలను ఈ మధ్య కాలంలో మినహాయించినట్టుగా, కొన్ని ఆడ్ చేసినట్టుగా వార్తలు వచ్చాయి. దీంట్లో ప్రభుత్వం స్పష్టత ఇస్తే, కన్‌ఫ్యూజన్ లేకుండా ఉండి రోగికి న్యాయం జరిగే అవకాశం ఉంది. దీంతోపాటు ఆరోగ్యశ్రీ బకాయిల విషయం అందరూ మాట్లాడారు. నిర్ణీత కాల పరిమితి విధించి ప్రతి మూడు నెలలకొకసారి మనం ఫైనాన్షియల్ క్వార్టర్‌గా రిలీజ్ చేస్తున్నామో అలా ప్రతి మూడు నెలలకొకసారి విడుదల చేసే విధంగా ఉంటే కొంత ఉపశమనం ఉంటుంది. దీంతోపాటు కొత్తగా ఇంకా హాస్పటల్స్ చాలా ఆరోగ్యశ్రీ క్రిందకు వారిని చేర్చాలని కోరుతున్నారు. దాన్ని కూడా త్వరగా క్లియర్ చేసి వారందరికీ కూడా అవకాశం కల్పిస్తే బాగుంటుందని నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా మీ ద్వారా మంత్రి గారికి మనవి చేసేది ఏమనగా కర్నూలు గాని, సత్తుపల్లి గాని ఆంధ్రప్రదేశ్ రాజధానికి 90 కిలో మీటర్ల దూరంలో ఉంది. అటు నా నియోజక వర్గం కాని, మధిర కాని అశ్వరావు పేట కాని రాజమండ్రికి దగ్గరగా ఉంది. మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి ఆ రాజధాని దగ్గరలో ఉన్న తెలంగాణ జిల్లాల ప్రాంత ప్రజలకు అక్కడ హాస్పటల్స్‌లో ఆరోగ్యశ్రీ వర్తింపచేసే విధంగా మీరు సంప్రతింపులు జరిపి దాని మీద ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారు 300 కిలోమీటర్ల పైనున్న హైదరాబాద్‌కు రావాలంటే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున వారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**11.10 ఉ.** రెండవది, నిమ్స్ హాస్పిటల్‌లో ఐసీయూలు ఖాళీగా ఉండడం లేదు. ఆర్థోపెడిక్ పేషెంట్స్, బ్రెయిన్‌కి సంబంధించిన పేషెంట్స్ ఐసీయూలు ఖాళీ లేకపోవడం వల్ల అంబులెన్స్ పట్టుకొని సిటీ చుట్టూ తిరిగి పెద్ద ఆసుపత్రికి వెళ్తే అక్కడ లక్షల రూపాయలు బిల్లులు వేస్తున్నారు. అవి చెల్లించలేక వారు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల నిమ్స్ ఆసుపత్రికి సంబంధించి ఐసీయూలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. పత్రికా విలేఖరులకు సంబంధించి హెల్త్ కార్డ్స్ కూడా ఇవ్వలేదు. వాటిపైన స్పష్టత తీసుకురావాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, గతంలో ఆరోగ్య శ్రీ క్రింద, కొన్ని వ్యాధులకు మాత్రమే చికిత్స ఉండేది. మా నియోజకవర్గంలో ఒక వ్యక్తి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే నలభై లక్షల రూపాయలు అడిగారు. ఈ విషయాన్ని మంత్రి గారు సీయం గారి దగ్గరకు వెళ్తే ప్రభుత్వ ఆసుపత్రి ద్వారానే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయిద్దామని, మొట్టమొదటి సారిగా ఉస్మానియా ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించి యాభై లక్షల రూపాయల విలువైన వైద్యాన్ని పేద వారికి అందించిన చరిత్ర ఈ ప్రభుత్వానికి దక్కింది. కిడ్నీ అదే విధంగా దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన చికిత్సలు కూడా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయించడం జరుగుతోంది. సీయం రిలీఫ్ ఫండ్‌ను కూడా ఇరవై లక్షల రూపాయల వరకూ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కి సంబంధించి అన్ని ఆసుపత్రులలో ఈ స్కీమ్ ఇంప్లిమెంట్ అవుతోంది. కేవలం 11 హాస్పిటల్స్‌లో అది అమలు కావడం లేదు. వారం రోజులలో సదరు ఆసుపత్రులలో కూడా వర్తింప చేసే విధంగా చర్యలు చేపటాలని కోరుతున్నాను. ఓపీ సేవలు కూడా గతంలో గవర్నమెంట్ ఆసుపత్రులలోనే ఉండేవి. హైదరాబాదులో, జిల్లా కేంద్రాలలో ఓపీ సెంటర్లు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యాన్ని, ఉద్యోగులకు, జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు అందిస్తారా అని అడుగుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకులకు పేద ప్రజల పట్ల కన్సర్న్ ఉండడం చాలా సంతోషం. ఆరోగ్యశ్రీ సేవలు మా ప్రభుత్వంలో మొదలుపెట్టాము, దానిని ఆపేసారని అన్నారు. అది వాస్తవం కాదు. వారు మొదలుపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని యథాతథంగా కొనసాగిస్తున్నాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 8 ప్రొసీజర్లను పెంచడం జరిగింది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు కొంత మేలు జరుగుతున్న మాట వాస్తవం. గత ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా భ్రష్టు పట్టించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఫెసిలిటీస్ కల్పించలేకపోయారు. ప్రభుత్వ ఆసుపత్రులు ఆ స్టేజ్‌కి రావడానికి కారణం ఎవరో ప్రజలు గమనిస్తున్నారు. డాక్టర్స్, స్టాఫ్‌కి సంబంధించిన రిక్రూట్‌మెంట్ దాదాపు 15-20 సంవత్సరాల నుండీ జరగలేదు. మా ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి గారి చొరవతో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. ప్రభుత్వాసుపత్రులపై ప్రజలల్లో ఇప్పుడిప్పుడు నమ్మకం పెరుగుతోంది. ఈ సంవత్సరం నేషనల్ లెవెల్‌లో అవార్డ్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. గతంలో కంటే, ఇరవై శాతం పేషెంట్స్ గవర్నమెంట్ ఆసుపత్రులలో పెరగడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ స్టేట్‌మెంట్ కాదు. ఈ రకంగా గవర్నమెంట్ ఆసుపత్రులలో, పూర్తి స్థాయిలో ఆరోగ్యశ్రీని ఇంప్లిమెంట్ చేస్తున్నాము, అన్ని ఫెసిలిటీస్ కల్పిస్తున్నాము. గవర్నమెంట్ ఆసుపత్రులను గత ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యం చేసాయో తెలుసు. ఎమర్జెన్సీ సేవల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. జిల్లా ఆసుపత్రులలో, గతంలో, ఎమర్జెన్సీ సేవలు అందలేని పరిస్థితులను చూసాము. నేను మంత్రి అయిన తరువాత కరీంనగర్ డిస్ట్రిక్ట్ ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అది చాలా పెద్ద ఆసుపత్రి. ఆ ఆసుపత్రికి వెళ్లి ఐసీయూ ఎక్కడ ఉందని అడిగాను. ఐసీయూ లేదని చెప్పారు. డిస్ట్రిక్ట్ ఆసుపత్రిలో ఐసీయూ, ఎమర్జెన్సీ సేవలు లేవని చెప్పడం దురదృష్టకరమని భావించి, నేను వెంటనే డిపార్ట్‌మెంట్ అధికారులతో చర్చలు జరిపి ఖచ్చితంగా అన్ని జిల్లా ఆసుపత్రులలో, అన్ని ఏరియా ఆసుపత్రులలో ఎమర్జెన్సీ సేవలు అందించాలని, ఐసీయూలు ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా నాలుగు జిల్లాలలో అంటే మహబూబ్‌నగర్, కరీంనగర్, అదిలాబాద్, సిద్ధిపేట్‌లలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మధ్య కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ గారు ఒక కార్యక్రమం పై అదిలాబాద్ వెళ్లడం జరిగింది. అదే సమయంలో ఒక కాంగ్రెస్ లీడర్‌కు అస్వస్థత ఏర్పడితే, అదిలాబాద్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఆ పేషెంట్‌ను పరామర్శించడానికి దిగ్విజయ్‌సింగ్ గారు అక్కడకి వెళ్లారు. మేము ఏర్పాటు చేసిన ఐసీయూను చూసిన తరువాత, అదిలాబాద్‌లో ఇంత మంచి ఆసుపత్రి ఉందా అని దిగ్విజయ్‌సింగ్ గారు కామెంట్ చేశారు. ఈ విషయం గురించి ఫోటోలతో సహా పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ రకంగా గవర్నమెంట్ ఆసుపత్రులను పూర్తిగా స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆ స్థితికి రావడానికి కారణం ఏమిటో ఒకసారి ఆలోచించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు

తీసుకుంటున్నాము. ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి, తెలంగాణ వచ్చిన తరువాత రూ. 1460 కోట్లు విడుదల చేయడం జరిగింది, పేమెంట్స్ కూడా చేశాము. దాంట్లో రూ. 260 కోట్లు గతంలో వాళ్లు పెట్టిన బకాయిలే అధ్యక్షా. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం పేమెంట్ చేసింది. అక్టోబర్ 3 నుండి 14వ తేదీ వరకూ కొన్ని ఆసుపత్రులలో అంటే 322 ఆసుపత్రులలో, కేవలం 30-60 హాస్పిటల్స్‌లో మాత్రమే పాక్షికంగా చికిత్సను ఆపివేయడం జరిగింది. ఎమర్జెన్సీ సేవలను పూర్తిగా అందించడం జరిగింది. ఆ సమయంలో ఏ పేషెంట్‌కీ ఇబ్బంది జరగలేదు. చికిత్స అందింది. ఎక్కడా మరణాలు సంభవించలేదు. ఆరోగ్య శ్రీ విషయంలో ఇంకా ఇంప్రూమెంట్ జరిగింది. సభ్యులు శ్రీమతి డి.కె.అరుణ, శ్రీ సంపత్ కుమార్ గారు కూడా మాట్లాడారు. వారి ప్రాంత ప్రజలు ఎక్కువగా కర్నూలు ఆసుపత్రికి వెళ్తారు. అది నిజమే. కర్నూలు ఆసుపత్రి ఎంప్యానెల్‌మెంట్ ఉంది. మన పేషెంట్ ఎవరు వెళ్లినా అక్కడ చికిత్స చేస్తారు, వారికి పేమెంట్ చేయడం జరుగుతుంది. ఆలంపూర్‌లో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి అక్కడ చికిత్స అందించడం జరుగుతోంది. నిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్స్‌కి సంబంధించి మా ప్రభుత్వం వచ్చిన తరువాత, నలభై ఉన్న ఎమర్జెన్సీ బెడ్స్‌ని వందకు పెంచడం జరిగింది. వీలైనంతవరకూ పూర్తి స్థాయిలో ఇంప్రూమెంట్ చేస్తున్నాము. బీబీనగర్ నిమ్స్ ఆసుపత్రికి సంబంధించి చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఓపి సేవలను ప్రారంభించడం జరిగింది. తొందరలోనే ఐపీ సేవలను, ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ రకంగా ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో మన ఆసుపత్రులను అభివృద్ధిపరచి ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని చికిత్సలు అందించే విధంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలను కూడా చేయించే విధంగా నిర్ణయం తీసుకొని చేస్తాము. అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకంలో అదనంగా కొన్ని స్కీమ్స్‌ని చేర్చడం జరిగింది. పూర్తి స్థాయిలో ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేసి పేద ప్రజలకు మంచి వైద్యం అందించడం జరుగుతుంది.

11.20 ఉ. MR.SPEAKER: Question No.1924 Minister for Animal Husbandry.

## గొర్రెల పెంపకం కొఱకు రుణాలు

ప్రశ్న నెం. 4(1924)

శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్) – గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) గొర్రెల పెంపకం కోసం ప్రభుత్వం పావలా వడ్డీ రుణాలను ఇస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఎంతమంది లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యాయి?

(ఇ) గొర్రెల పెంపకందార్ల మరణాల విషయంలో ఎక్స్‌గ్రేషియాను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఈ) ఎన్.సి.డి.సి నుండి పొందిన నిధుల పరిమాణంతోపాటు లబ్ధిదారుల సంఖ్య ఎంత?

పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్):– (అ) అవునండీ

(ఆ) 1-11-2016 వరకు 2444 మంది గొర్రెల పెంపకందార్లు లబ్ధిపొందారు.

(ఇ) అవునండీ. సదరు ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

(ఈ) కొత్త ఢిల్లీ ఎన్.సి.డి.సి నుండి రూ.97,00,80,000/-ల మొత్తం అందింది. లబ్ధిదారుల సంఖ్య 10,097.

శ్రీ వై. అంజయ్య: అధ్యక్షా, గొల్ల మరియు కురుమ యాదవులు మంచివారు, నీతి, నిజాయితీపరులు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లిస్తారనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ జాతిని అభివృద్ధిపర్చాలని భావించి NCDC ద్వారా అందించే రుణాలను పావలా వడ్డీకే ఇవ్వాలని నిర్ణయించినందుకు వారికి మా జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇప్పటికి కూడా కురుమ యాదవ కులంలోనే నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్నది. ఈ కులంలో తల్లిదండ్రులతోపాటు వారి పిల్లలు కూడా గొర్రెల కాపలా కోసం వెళుతుంటారు. మన ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో ఉన్నందున వివిధ రకాల కులాలకు ఏ విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశారో అదే మాదిరిగా గొల్ల మరియు కురుమ యాదవ కులాలలో కూడా నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేస్తారని ఆశిస్తున్నాను. గ్రామీణ ప్రాంతంలో నివశించే కురుమ యాదవులు కొంతమంది పేదవారు పదిహేను, ఇరవై గొర్లను పెంచుకుంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తుంటే అప్పుడప్పుడు అనుకోకుండా పిడుగుపాటుకు, కుక్కలు కరిచి గొర్రెలు చనిపోతుంటాయి. కాబట్టి అన్ని రంగాల వారికి ఎక్స్‌గ్రేషియా ఏ విధంగా చెల్లిస్తున్నారో అదే మాదిరిగా వీరికి కూడా ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. అంతే

కాకుండా పశువుల కోసం సమకూర్చుకున్న ఎండుగడ్డి కుప్ప పిడుగుపాటుకు కాలిపోతే కూడా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను.

మా కురుమ యాదవులు సంవత్సరంలో ఆరు నెలలు గొర్రెల కాపలా కోసం అడవులలోనే తిరుగుతారు, అయిదు నెలలు కెనాల్స్ ప్రాంతాలలో తిరుగుతూ కేవలం ఒక నెల మాత్రమే వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటారు. కురుమ యాదవులు యాభై సంవత్సరాలు దాటిన తరువాత మోకాళ్ల నొప్పులొచ్చి నడవలేని పరిస్థితి ఉంటున్నది. కాబట్టి ఇతర కులాల వారికి పెన్షన్ ఏ విధంగా చెల్లిస్తున్నారో అదే విధంగా మా కురుమ యాదవులకు కూడా యాభై సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ఎవరైనా పిడుగుపాటుకు గానీ పాముకాటుకు గానీ గుర్రై మరణిస్తే ఇప్పుడు చెల్లిస్తున్న ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలకు బదులుగా రూ.5 లక్షలు చెల్లించే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. గొర్రెలను మేపడానికి పొలాల్లోకి రానివ్వడం లేదు కాబట్టి అడవుల్లోకి వెళ్లాల్సి వస్తున్నది. మేకలైతే మొక్కలన్నింటిని తింటాయి కానీ గొర్రెలు మాత్రం చెట్లకు హానీ కలిగించవు కాబట్టి గొర్రెలను మేపుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఒకవేళ హానీ కలిగిస్తాయనే అనుమానముంటే వన సంరక్షణ సమితి పెట్టినట్లుగా ఒక ఏరియాను కేవలం కురుమ యాదవులకే కేటాయించి ఆ ఏరియాలో ఏ ఒక్క చెట్టు నష్టమైనా నష్టపరిహారం వసూలు చేస్తామనే విధంగా నిబంధన పెడితే చెట్లకు ఎలాంటి నష్టం వాటిల్లదు, వారి గొర్రెలను కూడా కాపాడుకోవడంతోబాటు అడవులు కూడా అభివృద్ధి చెందుతాయి. అడవుల సంరక్షణ కోసం ఒక రేంజ్ ఆఫీసర్, డెప్యూటీ రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసరు వంటి వారికంటే కూడా గొర్రెల కాపరులు అడవులను ఎక్కువగా కాపాడే అవకాశమున్నందున వారికి అవకాశమిస్తే వారు బాగుపడంతోబాటు మన రాష్ట్ర ప్రజలకు అవసరమైన ప్రకృతి సిద్ధమైన ఆరోగ్యకరమైన మాంసం అందించగల్గుతారు. మన తెలంగాణ రాష్ట్రంలో సరిపడినంత మాసం దొరకనందున రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుంచి మాంసాన్ని దిగుమతి చేసుకుంటున్నందున మన రాష్ట్ర ప్రజలకు సరిపడినంత మాంసం మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకునే విధంగా గొర్రెల కాపరులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతున్నాను.

ఇంకొక విషయమేమిటంటే NCDC నుంచి కేంద్ర ప్రభుత్వం అందించే రూ.400 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.100 కోట్లు చెల్లిస్తున్నప్పటికీ ఆ నిధులు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఎందుకంటే మన రాష్ట్రంలో కురుమ యాదవులు 18 శాతం ఉన్నందున వీరు అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా వారికి ప్రోత్సాహకం ఉండాలి. NCDC నుంచి అందించే రూ.400 కోట్లు సరిపోవడం లేనందున దాదాపు రూ.1500 కోట్ల రుణాలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందించి వారిని ఆదుకుంటే తప్పనిసరిగా కురుమ యాదవులు బాగుపడతారు. NCDC నుంచి అందించే లక్ష రూపాయల రుణానికిగాను చేతికి అందేది కేవలం రూ.60వేలు మాత్రమే అందులో కూడా రూ.20వేలు మాఫీ చేయగా మిగిలిన రూ.20వేలు లబ్ధిదారులు కట్టాల్సి ఉన్నప్పటికీ వారు ఆ రూ.20వేలు చెల్లించడానికి కొంత ఇబ్బందులు పడుతున్నారనేది మంత్రిగారు అర్థం చేసుకోవాలి. సుమారు రూ.1600 ప్రాసెస్ ఫీజు, మరో రూ.1600 మార్కెట్ ఫీజు, ఇన్సూరెన్స్ ఫీజు అంటే మొత్తం కలిపి రూ.20వేలకు ఎక్కువ ఖర్చు అవుతున్నందున కురుమ యాదవులు బ్రతకడం కష్టం కాబట్టి రూ.1 లక్ష రుణం నుంచి రూ.2,50,000లకు పెంచితే బాగుంటుంది.

గొల్ల, కురుమ యాదవులకు సంఘాలు ఉన్నాయి. రుణాలు తీసుకునే సందర్భంలో లబ్ధిదారులకు అప్పులివ్వాలంటే వారి లావాదేవీలు సరిగా ఉన్నాయా లేవా అని మూడు, నాలుగు సంవత్సరాల కాలానికి సంబంధించి సంఘాల నుంచి అఫిడవిట్ అడుగుతారు. సంఘం అఫిడవిట్ అడిగినప్పుడు వ్యక్తిగత పూచీ అవసరమేంటని అడుగుతున్నాను? వారికున్న రెండు, మూడెకరాల భూములను తనఖా చేయమంటారు. వారు అదివరకే సదరు భూముల మీద క్రాప్‌లోన్‌లు తీసుకొని ఉంటారు. కాబట్టి సెకండ్‌టైం కూడా తనఖా చేసుకునే అవకాశం కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఏది ఏమైనప్పటికీ మన రాష్ట్ర ప్రజలకు కావలసిన ఆరోగ్యకరమైన మాంసాన్ని అందించాలంటే గొల్ల మరియు కురుమ యాదవులను ప్రోత్సహించి గొర్రెల పెంపకానికి అధిక నిధులను కేటాయించి వారికి సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, మన రాష్ట్రంలోనే గొల్ల మరియు కురుమ యాదవ కులం అత్యధిక జనాభా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం వీరికి అత్యధిక బడ్జెట్ కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పావలావడ్డీ రుణాలను ఇస్తామని చెప్పింది కానీ పావలా వడ్డీ కాకుండా బి.సి కార్పొరేషన్ ఏ విధంగా 13 ఫెడరేషన్‌లకు రుణాలు అందించినట్లుగా 80 శాతం సబ్సిడీతో ఇస్తే ఎక్కువ మందికి లబ్ధి చేకూరుతుంది.

రెండవది మన సమగ్ర సర్వే ప్రకారం అత్యధికంగా 26 లక్షల జనాభా కలిగిన కులం గొల్ల మరియు కురుమ యాదవులు. అంతే కాకుండా ఇప్పటివరకు ప్రభుత్వానికి వచ్చిన నివేదికల ప్రకారం గొల్ల మరియు కురుమలు నిజాయితీపరులు, వారు తీసుకున్న రుణాలలో ఒక్క రుణాన్ని కూడా ఎగ్గొట్టిన దాఖలాలు లేవు. బ్యాంకు డిపాజిట్లకు ఏ రకంగా గ్యారంటీ ఉన్నదో వీరికిచ్చే రుణాలకు కూడా అటువంటి పేరు ఉన్నందున వీరికిచ్చే రుణాల సబ్సిడీని పెంచాలి. రెండవది గొల్ల మరియు కురుమ యాదవులు పాముకాటుకు గురైగానీ, క్రూర మృగాల బారినపడి గానీ మరణిస్తే కేవలం రూ.1 లక్ష మాత్రమే ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఏ విధంగా రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నారో అదే మాదిరిగా గొల్ల మరియు కురుమ యాదవులకు కూడా రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.30 ఉ.** పాత పద్ధతిలో చేసిన సొసైటీలే ఉన్నాయి. సొసైటీలు రుణాలకు అప్లై చేసినప్పుడు వారికి కొత్త సొసైటీలను ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా కల్పించాలి. చాలామందికి సొసైటీలపై అవగాహన లేకపోవడం వల్ల సొసైటీలను ఏర్పాటు చేసుకోలేదు. సొసైటీలు ఏర్పాటు చేసుకున్న వాళ్లకే ఏళ్లతరబడి రుణాలు ఇవ్వలేదు. కొత్త వారికి కూడా సొసైటీలను చేసుకునే అవకాశాన్ని కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంపై సరైన అవగాహనను ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి గొల్ల కురుమల విషయంలో ఈ ప్రభుత్వం ఒక కమిట్‌మెంట్‌తో ఉన్నది. గత ప్రభుత్వాలను చూశాము, గత ప్రభుత్వాల చరిత్రను ఒకసారి తెలుసుకుంటే బాగుంటుంది. ఈ ప్రభుత్వం ఒక కమిట్‌మెంట్‌తో, కుల వృత్తులపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. 1993లో సొసైటీలు ఏర్పాటు చేసిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు, 1994వ సంవత్సరంలో ఫెడరేషన్ ఏర్పాటైంది. 1994వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు దాదాపుగా 20 సంవత్సరాలుగా మనకు ఎన్‌సిడిసి ఫండ్ ఫండ్స్ వస్తాయని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూపులు చూశాము. మేము సొసైటీ, ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి డబ్బులు కట్టి ఎదురుచూస్తున్న సందర్భంలో అప్పుడున్న ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ అడిగింది. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తే మన తెలంగాణ బిడ్డలకు సహాయం చేయడానికి మన ప్రభుత్వం గ్యారంటీగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన తరువాత ఎన్‌సిడిసి నుంచి 400 కోట్ల రూపాయలు వచ్చాయి. గతంలో సొసైటీలను ఏర్పాటు చేశారు, కొంత మంది అవగాహన లేక సొసైటీలో మెంబర్స్ కాలేదని, తప్పకుండా ఎక్కువ సొసైటీలు కావాలని, మెంబర్స్ కూడా ఎక్కువ కావాలని గౌరవ సభ్యులు శ్రీ కృష్ణయ్య గారడిగిన మాట వాస్తవం. గౌరవసభ్యులు అంజయ్య గారడిగినట్లుగా మరి వారికి మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చేలా మంచి కార్యక్రమాలు తీసుకున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులకు 10.75 శాతం వడ్డీ ఉంది. ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి దీనిని పావలా వడ్డీ కిందకు కన్వర్ట్ చేస్తే బాగుంటుందని, ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వంపై 98 కోట్ల రూపాయలు భారం పడుతుందని చెప్తే మారుమాట్లాడకుండా ముఖ్యమంత్రి గారు దీనిని పావలా వడ్డీ కిందకు తీసుకురావాలని చెప్పి, దానికి సంబంధించిన జి.ఓ ను కూడా ఇవ్వడం జరిగింది. ఈ అంశం ద్వారా ప్రభుత్వానికి పేద ప్రజలపై ఉన్న కమిట్‌మెంట్ తెలుస్తుంది. రాష్ట్రంలో ఉన్న కురుమ యాదవులకు ఎడ్యుకేషన్‌లో కూడా ప్రోత్సాహకాలు ఇవ్వాలని గౌరవ సభ్యులు శ్రీ అంజయ్య గారు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో కూడా బిసి రెసిడెన్షియల్ పాఠశాలను ఇవ్వాలని ముఖ్య మంత్రి గారు ఇంతకు ముందే డిసైడ్ చేశారు. ఈ పాఠశాలల్లో అప్లై చేసుకుంటే వారికి అందులో అవకాశం ఇవ్వడం జరుగుతుంది. ప్రమాదవశాత్తు మరణించిన వారికి గత ప్రభుత్వాలు లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చాయి. మా అధికారులు మరియు మేము ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడుతున్నాము. దీనిని రూ.5 లక్షలకు పెంచే యోచన ప్రభుత్వానికి ఉంది. ఈ విధంగా తప్పకుండా పెంచుతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొత్త క్రాఫ్ లోన్ విషయంలో ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంటే కాకుండా బెనిఫిషియరీ కొంత గ్యారంటీని ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. ఈ విషయంలో కొంత సడలించాలని, కొట్టం కానీ, షెడ్ కానీ గ్రూప్ ఇన్సూరెన్స్ కింద కానీ కమిటీలో ఉన్నటువంటి ఆ సభ్యులు గ్రూప్ కింద లోన్ తీసుకోవడానికి అవ కాశాలు కల్పించడం జరుగుతోంది. మొదట మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించి అన్ని జిల్లాలకు పంపించడం జరుగుతోంది. ప్రతి గొల్ల కురుమకు గానీ, ప్రతి కుటుంబానికి అవకాశం రావాలనే ఉద్దేశ్యంతో, నెంబర్‌ను పెంచే ఉద్దేశ్యంతో కూడా కార్యక్రమాలు చేస్తున్నాము. ఫారెస్ట్ ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌లు అభ్యంతరం తెలుపుతున్న విషయం తెలిసిన వెంటనే కలెక్టర్లతో మాట్లాడి తప్పకుండా వారికి వెసలుబాటు కల్పించాలని చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ అంశానికి సంబంధించిన జి.ఓ కూడా ఉన్నది. సుమారు రూ.400 కోట్లు

ఎన్‌సిడిసి నుంచి వస్తున్నాయి. దీంట్లో పావలా వడ్డీకి 100 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. సొసైటీసభ్యుల సంఖ్యను పెంచుకోవడానికి కూడా మాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వాలు 20 సంవత్సరాల నుంచి చేయని కార్యక్రమాలను మన ముఖ్యమంత్రి గారు చేయడం వల్ల ఈ రోజు గొల్ల కురుమలు సంతోషంగా ఉన్నారు. రాబోయో కాలంలో మీ అందరి సహకారంతో వీరంతా బ్రహ్మాండంగా బాగుపడే విధంగా వివిధ కార్యక్రమాలను చేపడుదాం. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అదే. వెనుకబడిన కులాలవారిని, వృత్తి పరంగా జీవనం కొనసాగిస్తున్న వారిని సామాజికంగా, ఆర్థికంగా ఎంకరేజ్ చేయాలని ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోంది. తప్పకుండా చెప్పిన విషయాలను ఆచరణ రూపంలో పెట్టి చూపిస్తామని మనవి చేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## (అనుబంధం 1)

*2021-Q.- Sri Srinivas Goud V.:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the pollution Hazard Allowance is being paid to the traffic Police;

(b) if so, the details thereof;

(c) whether there is any proposal to extend this facility to Home Guards;

(d) if not, the reasons therefor?

Hon'ble Minister for Home (Sri Naini Narsimha Reddy):- (a) Yes Sir.

(b) The Government have sanctioned "Pollution Hazard Allowance" of 30% of Basic Pay to all the Executive Staff namely Police Constable to Inspector of Police working in the Traffic Branch in the state vide G.O.Rt.No. 88 Home (Budget) Department, dated 20-01-2016.

(c) No Sir.

(d) A proposal for sanction of "Pollution Hazard Allowance" amounting to 30% of Daily Duty Allowance (i.e., Rs. 120/- per day per Home Guard) is being initiated by the Director General of Police, Telangana State, Hyderabad for all the Home Guards assisting the Telangana Police in Traffic Regulations. The same will be processed in the Government as and when it is received.

*1905-Q.- Sarvasri G. Kishan Reddy, Challa Vamshichand Reddy, Dr. G. Chinna Reddy Sarvasri S.A. Sampath Kumar, Tammannagari Ram Mohan Reddy, Sandra Venkata Veeraiah, Anumula Revanth Reddy, Ryaga Krishnaiah, Dr. K. Laxman, Sarvasri N.V.S.S. Prabhakar, Chintala Rama Chandra Reddy and Sunnam Rajaiah:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that input subsidy has not been paid till now to farmers of drought affected mandals during 2015-16 though the Government of India has released Rs. 900 crores;

(b) if so, the steps being taken by the Government to rescue the farmers?

Hon'ble Deputy Chief Minister (Revenue) (Sri Mohammed Mahmood Ali):- (a) Input subsidy has been released and it is under process for distribution to the affected farmers through transfer to bank account by way of cheques through Agriculture Department.

The State Government has requested the Government of India to release a amount of Rs. 3064 crores, but the Government of India has released Rs. 791.29 crores only.

(b) Distribution of input subsidy is under process through Agriculture Department.

*1845-Q.- Sarvasri Guvvala Balaraju, Gadari Kishore and Putta Madhukar:- Will the Minister for Excise & Sports and Youth Services be pleased to state:

(a) whether it is a fact that Government has announced cash rewards to sports persons and coaches who have won medals and shown talent in the Rio Olympics 2016;

(b) if so, the details thereof;

(c) whether the Government is contemplating to announce new sports policy to encourage sports in the State; and

(d) if so, the details thereof?

Hon'ble Minister for Excise & Sports and Youth Services (Sri T. Padma Rao):- (a) Yes, Sir.

(b) Vide G.O.Rt.No. 549, YAT&C (Sports) Department, dated 22-8-2016 Government has sanctioned Rs. 5.00 crores to Ms. P.V. Sindhu who won the Silver Medal in Badminton singles at Rio Olympics and Rs.1.00 crore to Sri P. Gopichand, her coach as a special incentive.

Vide G.O.Rt.No. 612, YAT&C (Sports) Department, dated 20-9-2016 Government has sanctioned and amount of Rs. 1,00,00,000/- (Rupees One Crore) towards grant to Ms. Sakshi Malik resident of Haryana for winning of Bronze Medal in Rio Olympic, 2016.

Vide G.O.Rt.No. 626, YAT&C (Sports) Department, dated 28-9-2016 Government has sanctioned an amount of Rs. 50,00,000/- (Rupees Fifty Lakhs) towards cash Award to Ms. Deepa Karmakar, an artistic gymnast resident of Aqartala (Tripura) who has got 4th place in Rio Olympics, 2016.

(c) Yes, it is contemplated.

(d) under process.

*1804-Q.- Sri Ryaga Krishnaiah, Smt. Aruna D.K., Sri Jeevan Reddy Thatiparthi, Dr. G. Chinna Reddy, Sarvasri Challa Vamshichand Reddy, S.A. Sampathkumar, Tammanagari Ram Mohan Reddy, Anumula Revanth Reddy, Sandra Venkata Veeraiah, N.V.S.S. Prabhakar, Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala, Kausar Moinuddin and Dr. K. Laxman:- Will the Minister for Housing be pleased to state:

(a) the number of applications received in districts and GHMC limits under double bed room houses scheme and the number of eligible beneficiaries identified therein;

(b) the details of the houses completed and allotted till today; and

(c) the measures taken to allot the houses to all eligible applicants?

Hon'ble Minister for Housing (Sri A. Indra Karan Reddy):- (a) 5,13,146 applications in the districts and 5,57,836 applications in GHMC limits are received. Out of which 42,817 beneficiaries are identified as eligible in districts and 9,137 in GHMC, as reported by them.

(b) 580 house in districts and 396 houses in Hyderabad are completed. 396 houses are allotted in GHMC.

(c) Government have given detailed instructions to the District Collectors/ Commissioner, GHMC regarding procedure to be adopted for selection of beneficiaries.

*2033-Q.- Sri Putta Madhukar:- Will the Minister for Finance and Planning be pleased to state:

(a) whether there is any proposal to implement gratuity scheme to the state Government Employees for those appointed after 2004 under Contributory Pension System;

(b) if so, the steps being taken in this regard?

Hon'ble Minister for Finance and Planning (Sri Eatala Rajender):- (a) The issue is under examination.

(b) Information has been sought from the DTA to examine the issue in detail.

*1853-Q.- Dr. G. Chinna Reddy, Sri G. Kishan Reddy, Dr. K. Laxman, Sarvasri N.V.S.S. Prabhakar, Chintala Rama Chandra Reddy, Sandra Venkata Veeraiah and Anumula Revanth Reddy:- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether it is a fact that 30,00,000 acres of land under different pending Irrigation Projects on Krishna and Godavari Rivers, could not be brought under assured Irrigation for the past two years, because of not allocating Rs. 9,000/- Crores;

(b) if so, the measures taken in this regard; and

(c) the time by which the pending projects will be completed?

Hon'ble Minister for Irrigation (Sri Thanneru Harish Rao):- (a) & (b) No, Sir. There is no budgetary constraint for completing various ongoing irrigation projects.

(c) The ongoing pending projects are being speeded up to be completed at the earliest possible time duly completing balance land acquisition forest clearances, Railway crossings & National Highway crossings and other departmental issues and long pending contractual issues by providing sifficient budget allocations in line with the current year provision of Rs. 25,000.00 Crores monitoring is being done by task force regularly for resolving all issues to complete the projects on utmost priority.

MR.SPEAKER: All the remaining questions are deemed to have been answered.

The paper included in the agenda is deemed to have been placed on the Table of the House.

సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 15th December, 2016".

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ జి. కిషన్ రెడ్డి గారు "రాష్ట్ర హైకోర్టు తీర్పు మరియు ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు కల్పించడం" గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. శ్రీ ఎ. రేవంత్ రెడి గారు మరియు ఇతరులు "రాష్ట్రంలో రైతుల సమస్యలు మరియు వారి స్థితిగతులపై చర్చ"ను కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

జీరో అవర్

శ్రీ సోలిపేట రామలింగా రెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రజలను ఇసుక సంక్షోభం వేటాడుతోంది. ఇసుక దొరకక పోవడం వల్ల ప్రతి గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతున్నాయి. వ్యక్తి చనిపోయినప్పుడు సమాధి కట్టుకోవడానికి ఇసుక దొరకని పరిస్థితి ఉంది. గతంలో సీమాంధ్ర పరిపాలనలో దొంగలు దోచుకున్నట్లు ఇసుకను దోచుకోనిపోవడం వల్ల తెలంగాణలో ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయించాలి. ప్రభుత్వం చేపట్టిన చర్యల మూలంగా కొంత మంది అధికారులు అత్యుత్సాహంతో ఇసుక ట్రాక్టర్లను, లారీలను సీజ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని లేదా ప్రజలకు ఆల్టర్నేటివ్ మార్గాన్ని సూచించాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఎ. వెంకటేశ్వర్ రెడ్డి(దేవరకద్ర): అధ్యక్షా, నా నియోజకవర్గంలోని కోయిల్‌సాగర్‌కు గతంలో 12000 ఎకరాల ఆయకట్టు ఉండగా కొత్తగా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మరో 38000 ఎకరాల ఆయకట్టు ఇవ్వగా మొత్తం 50000 ఎకరాల ఆయకట్టు అయినప్పటికి కోయిల్‌సాగర్ కెపాసిటిని పెంచలేదు. గతంలో ఉన్న 2.42 టిఎమ్‌సిల కెపాసిటిని 5 టిఎమ్‌సిలకు పెంచాలని,3.9 టిఎమ్‌సిలు ఉన్న నీటి కేటాయింపులను 10 టిఎమ్‌సిలకు పెంచినట్లైతేనే 50 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వగల్గుతాము. కోయిల్ సాగర్‌ని నిర్మించి 50-60 సంవత్సరాలు అవుతున్నందున కోయిల్‌సాగర్ లెఫ్ట్ మరియు రైట్ కెనాల్స్‌ను మోడ్రనైజేషన్ చేయాలని, కోయిల్‌సాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 11 గ్రామాల్లోని చెరువులను నీటితో నింపాలని ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి గారు ఆమోదించారు.

11.40 ఉ. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వం కొంత వరకే నీరు పారే విధంగా నిర్ణయం తీసుకుంది. రాజోలు వద్ద అమ్మాపూర్ మరియు దాసరి పల్లికి సంబంధించి 8వేల ఎకరాలకు నీరు పారే అవకాశం ఉందనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయమై తొందరగా టెండరు పిలిచి రైతాంగాన్ని ఆదుకోవాలని మంత్రి గారిని కోరుకుంటూ, మిషన్ కాకతీయ-1 మరియు మిషన్ కాకతీయ-2లో చెరువులను తీసుకున్నాము గాని చెక్ డామ్‌లను ఎక్కడా తీసుకోలేదు. నా నియోజక వర్గంలోని కందూరు వాగు, వంకచెట్టు వాగు ఉన్నాయి కాబట్టి, మిషన్ కాకతీయ-3 క్రింద చెక్‌డామ్‌లను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి హరీశ్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తగిన సమాధానం పంపిస్తాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎంప్లాయీస్‌కి సంబంధించిన అంశాన్ని గౌరవ ఆర్థికశాఖ మాత్యులు నోట్ చేసుకుంటే బాగుంటుంది. ప్రభుత్వ స్థాయిలో సేవలు అందించే కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ సర్వీస్ వారందరినీ క్రమబద్ధీకరించి వారిని శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులుగా చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనిన అంశం అందరికీ తెలిసిందే. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌లో దాదాపు 1690 మంది ఉద్యోగులు 2006 సంవత్సరంలో నియామకం చేయబడి దశాబ్ద కాలం నుండి వారు సేవలు అందిస్తున్నారు. ఒక వైపు నిర్మాణ రంగం ఆరంభానికి నోచుకోకపోగా కార్పొరేషన్‌ని రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టి, 31.03.2016 నాడు ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న వారిని తొలగించినట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనిని బట్టి, హౌసింగ్ కార్పొరేషన్ విధానం ఏమిటనేది తెలియడం లేదు. హౌసింగ్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న వారి సేవలను అందుకొనే విధంగా వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి లేఖలు కూడా రాయడం

జరిగింది. కొత్తగా ఏర్పాటు చేసుకున్న జిల్లాల్లో నూతన ఉద్యోగ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. హౌసింగ్ శాఖ నుండి తొలగించబడిన వారిని ఆర్ అండ్ బి శాఖలో గాని, ఇరిగేషన్ శాఖలోగాని లేదా వేరే శాఖల్లో గాని మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలని కోరుతూ, గతంలో ఔట్‌సోర్సింగ్‌లో నియమించబడి సేవలందించిన 1179 మందిని తిరిగి విధుల్లో చేర్చుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, తీసుకున్నాము.

శ్రీ వి. శ్రీనివాస గౌడ్ : అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు 24వేల మందికి పైగా హోమ్ గార్డులు పని చేస్తున్నారు. వీరందరూ ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా రకరకాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న వారికి భారత దేశంలో ఎక్కడా లేని విధంగా 30 శాతం స్పెషల్ అలవెన్స్ ప్రభుత్వం ఇస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన విధంగా ముంబయిలో కూడా ఇవ్వాలని కోరుతున్నారు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహించిన వారికి 30 శాతం స్పెషల్ రిస్క్ అలవెన్సు ఇవ్వాలని కోరడం జరిగినా ఇప్పటి వరకు ఇవ్వలేదు కాబట్టి, తొందరగా ఇప్పించాలని కోరుతున్నాను. అంతే కాకుండా వీరికి ఆరోగ్య భద్రత కూడా లేదు. పోలీసులతో సమానంగా వీరికి కూడా ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. 24 వేల మందిలో 18 వేల మంది వరకు డిగ్రీలు పీజీలు చదివి ఉద్యోగాలు దొరక్క హోమ్ గార్డులుగా పని చేస్తూ, ఏజ్ బార్ అయిపోయిన పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న రిక్రూట్‌మెంట్‌లో వారికి కూడా కోటా పెంచి వారందరూ కానిస్టేబుళ్లుగా నియామకమయ్యే అవకాశం కల్పించాలి. కొన్ని రాష్ట్రాల్లో వీరికి ఉద్యోగ భద్రత ఇచ్చి పర్మినెంట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ విషయమై కమిటీని కూడా వేస్తామని హోమ్ మినిస్టర్‌గారు చెప్పడం జరిగింది. కాబట్టి, ఆ కమిటీని తొందరగా వేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఇప్పుడు 31 జిల్లాలు ఏర్పడ్డాయి కనుక చాలా మంది హోమ్ గార్డులు ఒక జిల్లా వారు వేరొక జిల్లాలో పని చేస్తున్నారు. వారికి వచ్చే రూ. 12 వేలతో కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి లేదు. కాబట్టి, కనీసం వారి జీతాలు రూ.18 లేక 20 వేలకు పెంచినట్లైతే అవినీతికి కూడా ఆస్కారం ఉండదు. బండిలో పెట్రోలు పోసుకోవాలి, బయట తిండి తినాలి అంటే వచ్చే రూ.12 వేల జీతం ఒక్క మనిషికి కూడా సరిపోదు. ఆ విధంగా డబ్బులు సరిపోనప్పుడు ఇంటి సమస్యలు, ఫీజులు గుర్తు వచ్చినప్పుడు మరో రకంగా తప్పుడు మార్గంగా డబ్బులు సంపాదించే అవకాశం మనమే కల్పించేవారమౌతాము కనుక వారి జీత భత్యాలు పెంచి, వారికి వారి ఉద్యోగం పోదు అనే ఒక భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ మధ్య కాలంలో సచివాలయం వద్ద జరిగిన ధర్నా తరువాత ఎవరో కొంత మంది చేసిన తప్పుకు అధికారులు అదే అదునుగా చేసుకుని వారిని భయభ్రాంతులను చేస్తూ, మాట్లాడితే ఉద్యోగాలు తీసేస్తామని కొంత మంది అధికారులు చెప్తున్నారు. ముఖ్యమంత్రి గారు హోమ్ గార్డులకు జీతాలు పెంచి రాబోయే రోజుల్లో అనేక రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఇవన్నీ అమలవుతున్న సందర్భంలో అలాంటి అధికారుల వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉన్నందున వారిని నియంత్రించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోం శాఖ మంత్రి): అధ్యక్షా, హోమ్ గార్డులకు సంబంధించి ఈరోజు 5వ ప్రశ్న ఉంది. సమయం లేనందున ఆ ప్రశ్నను చేపట్టలేదు. ఎమ్.ఎల్.ఏ. శ్రీ శ్రీనివాస గౌడ్ గారు చెప్పిన విధంగా వారికి న్యాయం చేస్తాము. తప్పకుండా వారికి ఏ విధమైన అన్యాయం జరగదు.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ : అధ్యక్షా, హైదరాబాదు మహా నగరంలో నానక్‌రామ్‌గుడా ప్రాంతంలోని అత్యంత ప్రాచీన రంగనాథ స్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయం అత్యంత చారిత్రక మరియు ప్రాసస్త్యం కలది. దేవాలయానికి సంబంధించి అత్యంత విస్తీర్ణం గల విలువైన భూమి కూడా ఉంది. గతంలో నాలుగు సంవత్సరాల క్రిందట ఆ భూమి అన్యాక్రాంతం అవడానికి అవకాశం కలిగింది. ఆ సమయంలో ఆ భూమిని కాపాడడం కోసం భక్తులు ప్రజలు ముందుకు వచ్చి ఉద్యమం కూడా చేశారు. మరల ఈ మధ్య ఒక ప్రైవేటు వ్యక్తి పూర్తిగా కైవసం చేసుకోడానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఖచ్చితంగా ఆ భూమిని పూర్తి స్థాయిలో కాపాడాలి. ఆక్రమణదారుడిపైన కఠినమైన చర్య తీసుకోవాలి. నగరంలోని అనేక ప్రధాన దేవాలయాలకు సంబంధించిన భూమి అన్యాక్రాతం చేసుకోడానికి అనేక శక్తులు, వ్యక్తులు, సంస్థలు కూడా ప్రయత్నం చేస్తున్నాయి. అలాంటి వారిపైన కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

**11.50 ఉ.** సరూర్‌నగర్‌లో గల దేవతల గుట్ట దేవాలయం చాలా విశేషమైన శక్తికేంద్రం. అనేకమంది సిద్ధులు వస్తారని, అక్కడ సంచరిస్తుంటారని, ప్రతి ఏటా జాతరలు జరుగుతాయన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సీలింగ్ ల్యాండ్‌లో ప్రభుత్వ భూమిలో వందలాది ఎకరాలు దేవతల గుట్ట క్రింద ఉన్న విషయాన్ని ఆ ప్రాంత కలెక్టరు, ఆర్‌డిఓలు ధృవీకరించారు. ఒక ప్రైవేట్‌వ్యాపార సంస్థ ఆ

ప్రదేశాన్ని మొత్తం ప్లాట్లు వేసి విల్లాల నిర్వహణ చేస్తున్నారు. దీనిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని తెలియచేస్తూ, ఈ విషయానికి సంబంధించిన పత్రాలను సభ ముందు ఉంచుతానని తెలియచేస్తూ, ఇంకా ఆలస్యం జరిగితే మొత్తానికి మొత్తం భూమిని వారు కైవసం చేసుకునే పరిస్థితి కనపడుతోంది కనుక ఆ భూమిని కాపాడడం కోసం చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ حلقہ کاروان میں گولکنڈہ کے قریب سابقہ حکومت نے گولف کلب کے لئے ڈھائی ایکڑ زمین الاٹ کی تھی جس میں 14-20 ایکڑ پر جمالی کنٹہ کے نام سے ایک تالاب تھا۔ دو سال پہلے اس تالاب کو ایک گارڈن کی شکل دی گئی۔ اس میں تقریباً 30-35 آبادیوں کا پانی نالوں سے آتا تھا۔ ان نالوں کو بھی grab کیا گیا اور جمالی کنٹہ تالاب کو مکمل طور پر grab کرکے پلاننگ کی گئی جس کی وجہ سے حال ہی میں جو بارش ہوئی اس میں تقریباً 200-300 مکانات میں پانی داخل ہوگیا۔ بلکہ نالے پر بھی encroachment کیا گیا۔ جب ہم جی ایچ ایم سی عہدیداروں اور ضلع کلکٹر کو شکایت کرتے ہیں تو ہمیں وہاں سے کوئی جواب نہیں ملتا۔ ہم یہ محسوس کرتے ہیں کہ اس گولف کلب میں کئی بڑے بڑے عہدیدار اور آفیسرس ملوث ہیں جو اس کمیٹی کے ممبرس ہیں جس کی وجہ سے وہاں کسی قسم کا کوئی ایکشن نہیں لیا جاتا مگر اس کے باوجود وہاں پر غریب عوام، وہاں بسنے والے کالونی کے لوگوں کو کافی پریشانیوں کا سامنا کرنا پڑ رہا ہے۔ ٹولی چوکی فلائی اوور کا کام بھی ایک سال سے جاری ہے۔ میں گولف کلب کے بارے میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔ شکریہ۔

جناب ٹی ہریش راؤ (Janab T.Harish Rao): آپ نے جو کہا وہ نوٹ کرلیا گیا ہے صاحب۔

MR.SPEAKER: Now Tea break for 15 minutes.

(The House then adjourned at 11.53 am for 15 minutes)

(The House re – assembled at 12.21PM with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: Please resume your seats. Now Short Discussion.

### లఘు చర్చ :

### "పెద్ద నోట్ల చలామణి రద్దు మూలంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరియు సామాన్య ప్రజలపై ప్రభావం" గురించి

శ్రీ కె.చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): దేశంలో విపరీతంగా పెరుగుతున్న నల్లధనాన్ని నిర్మూలించడం, నకిలీ నోట్ల చలామణిని అడ్డుకోవడం, రాజకీయ అవినీతిని సమూలంగా నిర్మూలించడం, రాజకీయ వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేయడం, తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని నియంత్రించడం, తద్వారా అవినీతి రహిత భారతదేశ నిర్మాణం లక్ష్యమని చెబుతూ భారత ప్రధాని గౌరవనీయులు శ్రీ నరేంద్రమోదీ గారు చలామణిలో ఉన్న పెద్ద నోట్లను రద్దు చేస్తున్నట్లు నవంబర్ 8న ప్రకటించారు. ప్రజలు తమ వద్ద ఉన్న పాత రూ.500, రూ.1000నోట్లను డిసెంబర్ 30లోగా బ్యాంకులలో జమ చేసుకోవాలని కోరారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ భారత ప్రధాని నుండి ముఖ్యమంత్రికి లేఖ కూడా అందింది.

దేశ ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ చర్యను తెలంగాణ ప్రభుత్వం మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నది. అదే సమయంలో అన్ని రూపాలలో ఉన్న నల్లధనాన్ని నిర్మూలించే దిశగా భారత ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నది. కేవలం కరెన్సీ రూపంలోనే కాకుండా వజ్రాలు, బంగారం నిలువల రూపంలో, షేర్ల రూపంలో, విదేశీ కరెన్సీ రూపంలో, క్రోనీ కాపిటలిజం మార్గంలో ఇంకా బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ నుంచి, మారిషస్, సింగపూర్ దేశాల నుంచి మనీ లాండరింగ్ ద్వారా మన దేశంలోకి ప్రవహిస్తున్న నల్లధనాన్ని పూర్తిగా కట్టడి చేసే దిశగా భారత ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం పక్షాన సూచిస్తున్నాము. ఈ ప్రక్రియ పూర్ణక్రాంతిని సాధించే వరకు కొనసాగినప్పుడే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని ప్రభుత్వం బలంగా నమ్ముతున్నది.

ఈ అంశం అమలులో ప్రజలు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో, ఆర్.బి.ఐతో సంప్రదింపులు జరుపుతున్నది. ఎప్పటికప్పుడు తగు పరిష్కారాలు సూచిస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నవంబర్19న నేను స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోడి గారిని కలిసి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితిని నివేదించాను. చేపట్టాల్సిన చర్యలు సూచించాను. ఇదే క్రమంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్ శర్మ గారు నవంబర్ 22న ఒక లేఖను, నవంబర్ 26న మరో లేఖను రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌కు రాశారు. రాష్ట్రానికి అవసరమైన సుమారు 5000కోట్ల రూపాయలను చిన్న నోట్ల రూపంలో పంపించవలసిందిగా లేఖలో విజ్ఞప్తి చేశారు. రిజర్వు బ్యాంకు అధికారులు డిసెంబర్ 15న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాధానమిస్తూ, రాష్ట్ర ప్రజల అవసరాలకు తగినట్లు నగదు పంపనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణరావుగారు నవంబర్ 21న రిజర్వు బ్యాంకు అధికారులకు లేఖ రాస్తూ, రాష్ట్ర అవసరాలకు తగినంత నగదు పంపడంలో జరుగుతున్న లోపాలను పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు ఇచ్చే

విషయంలో ఏర్పడుతున్న ఇబ్బందులను తెలియచేశారు. రైతులు, చిన్న వ్యాపారులు, దినసరి కూలీలపై పడుతున్న ప్రభావాన్ని వివరించారు. ఐదు వేల కోట్ల రూపాయల మొత్తాన్ని రూ.500, రూ.1,000నోట్ల రూపంలో సత్వరమే పంపాలని కోరారు. ఇదే విషయంపై ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి ప్రదీప్ చంద్ర గారు కూడా డిసెంబర్ 8న లేఖ రాస్తూ, ఎటిఎంలలో తగిన డబ్బు ఉండడం లేదనే విషయాన్ని దృష్టికి తెచ్చారు. తెలంగాణ ఆర్థికశాఖ మంత్రిగారు రెండు సార్లు జరిగిన జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశాల్లో చిన్న నోట్లు ఎక్కువగా పంపించవలసిన అవసరాన్ని బలంగా తెలియచేశారు. ప్రభుత్వ శాఖలలో పాత నోట్ల ద్వారా బిల్లుల చెల్లింపుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించి, దేశమంతా అన్ని రాష్ట్రాల్లో పాత నోట్ల ద్వారా బిల్లుల చెల్లింపుకు అనుమతిచ్చింది. తర్వాత గడువును పెంచమని చేసిన విజ్ఞప్తిని కూడా కేంద్రం పరిగణలోకి తీసుకుంది. ఆర్.బి.ఐ ఇచ్చిన లెక్కల ప్రకారం ఇప్పటిదాకా మన రాష్ట్రానికి వచ్చిన నగదు 19,109 కోట్ల రూపాయలు. రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకులలో ప్రజలు డిపాజిట్ చేసిన మొత్తం 57479కోట్ల రూపాయలు. ప్రజల సమస్యలను మానవీయ దృక్పథంతో అర్థం చేసుకున్న ప్రభుత్వం బ్యాంకుల వద్ద మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయవలసిందిగా బ్యాంకర్లను కోరింది.

పెద్దనోట్ల రద్దు తర్వాత ఉత్పన్నమైన పరిస్థితిని ప్రభుత్వం జాగ్రత్తగా అంచనా వేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకున్నది. వెనువెంటనే నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి చర్యలు ప్రారంభించింది. నగదు రహిత లావాదేవీలు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ అధ్యయన సంస్థలు ఇప్పటికే తేల్చాయి. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా సిద్ధిపేట నియోజకవర్గాన్ని నగదు రహిత లావాదేవీల నియోజకవర్గంగా మలిచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇప్పటికే అదే నియోజకవర్గంలోని ఇబ్రహీంపూర్ గ్రామాన్ని నగదు రహిత లావాదేవీల గ్రామంలో మార్చగలిగింది. ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో నగదు రహిత లావాదేవీల కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా చర్చించింది. ప్రతీ జిల్లాలో కూడా కొన్ని గ్రామాలను త్వరలోనే నగదు రహిత లావాదేవీలు నిర్వహించే గ్రామాలుగా ప్రకటించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్లు చెప్పారు.

నగదు రహిత లావాదేవీల విషయంలో విధానపరమైన నిర్ణయాల కోసం ఒక కేబినెట్ సబ్ కమిటిని నియమించింది. అమలును వేగవంతం చేయడం కోసం ఒక టాస్క్ ఫోర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ప్రజలలో విశ్వాసం కలిగించే విధంగా నగదురహిత లావాదేవీల కోసం టిఎస్ వ్యాలెట్‌ను ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకు రాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో నగదు రహిత లావాదేవీలు ఎక్కువగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ కె.జానారెడ్డి: కేంద్రప్రభుత్వం నవంబర్8వ తేది అర్థరాత్రి రూ.500, రూ.1000 నోట్ల రద్దుపై తీసుకున్న నిర్ణయం మనందరికి తెలిసిందే, మొదటగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ చర్యను ఆహ్వానిస్తూ, ఆ చర్య మూలంగా ఆశించిన లక్ష్యాలు పూర్తవుతాయని, అదే విధంగా మా పార్టీ తరపు నుంచి నేను కూడా ఏ లక్ష్యం కొరకు ఈ నిర్ణయం తీసుకున్నారో, ఆ లక్ష్యం నెరవేరడానికి మేము సహకరిస్తూ, స్వాగతిస్తున్నాము. కానీ, ఆ లక్ష్యాలు నెరవేరడానికి ప్రాతిపదికలు, వాస్తవాలు, వాస్తవ అధ్యయనం చేసారా లేదా అన్న అంశమే ఇక్కడ ముఖ్యమైనది. ఇప్పుడు బిజెపి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడాలనో లేక టిఆర్ఎస్ పార్టీ వారిని ప్రశ్నించాలనేది నా ఉద్దేశం కాదు.

**12.30 మ.** ఒక పార్టీ వర్సెస్ ఇంకొక పార్టీకి గాని, వారు తీసుకున్న నిర్ణయాన్ని గాని వ్యతిరేకించాలనేది మా ఉద్దేశం కాదు. కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాల్సినటువంటి అవసరం ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను మన ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయడమే కాదు వాటిని పరిష్కరించే విధంగా ప్రజల వాణిని వినిపించి పరిష్కారం కొరకు మొత్తం అన్ని పార్టీల తరపున ఈ సభ ద్వారా ప్రజల పక్షాన వ్యవహరిస్తూ, వాస్తవాలను గుర్తించాల్సిన అవసరం ఉందని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాము. భారతదేశం విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు కలిగి ఉన్న దేశం. 5 వేల సంవత్సరాల ముందు నుండి ఉన్న పురాతన, సనాతన సాంప్రదాయాలను, మన సంస్కృతిని భారతదేశంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరం ఉంది. రోజురోజుకు మారుతున్నటువంటి సాంకేతిక, ఆధునిక పద్ధతులను అనుసరిస్తూనే భారతీయ మూలాలను, భారతీయుల ఆలోచనలను, అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని మొత్తం ప్రజలకు సౌకర్యవంతమైన పరిపాలనను అందిస్తూ మార్పులు చేర్పులలో మనం భాగస్వామ్యం కావాలి. మనం పాత్రదారులం కావాలి. పరిస్థితులను అధ్యయనం

చేయకుండా, ఆలోచించకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఉపయోగకరమా కాదా, అని ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మన భారత ప్రధాని గారి ఆలోచనా విధానం గాని, కేంద్ర ప్రభుత్వం యొక్క ఆలోచన గాని, నల్లధనాన్ని వెలికి తీయడం, అవినీతిని అంతమొందించడం, నకిలీ నోట్లను అరికట్టడం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం, ఉగ్రవాదాన్ని అరికట్టడం మొదలైన విషయాల్లో నోట్ల రద్దు అనేది కీలక పాత్ర వహిస్తుందనేది వారి ఉద్దేశం. ఈ విధంగా అవినీతి అరికట్ట బడి ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సుపరిపాలనను ప్రజలకు అందించాలనేది ఒక ప్రధాన ఆశయం. ఆశయ సాధనలో వారు తీసుకున్న నిర్ణయం ముందుకు వెళుతుందా లేదా అనే విషయం ఆలోచించాలి. ఆ ఆశయ సాధనకు లక్ష్యాన్ని చేరుకోవడానికి మనమంతా సహకరించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా వెళుతున్నామా లేదా అనే విషయం చర్చిస్తూ, ఇప్పుడు పడుతున్నటువంటి ఇబ్బందులను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవిధంగా చెప్పాలంటే ఈ నిర్ణయం ప్రణాళికా రహితంగా, అనాలోచితంగా, బాధ్యతారాహితంగా, ఏకపక్షంగా ఉంది.

శ్రీ కె.చంద్రశేఖర రావు: పెద్దలు జానారెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు. ప్రతిపక్షాలతో సహా గౌరవ సభ్యులందరికీ నా మనవి ఏమిటంటే జరుగుతున్న చర్చ మన రాష్ట్ర పరిధిలోని చర్చ కాదు. బి.ఎ.సి.లో నేను స్పష్టంగా చెప్పాను. ఇతర పక్షాల వారు కూడా ఉన్నారు. My only humble submission, పాలసీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క ఆధ్వర్యంలో వారి పరిధిలో ఉంది. వారు తీసుకున్న నిర్ణయం ప్రకారం జరుగుతోంది. ఈ నిర్ణయం వల్ల ప్రజలకు కొన్ని ఇబ్బందులు కలిగాయి. ఈ నిర్ణయం వల్ల మన రాష్ట్రంలో ఉన్న **ఇంపాక్ట్** వరకే మనం చర్చిద్దామంటేనే మేము అంగీకరించాము. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే అంశం, కేంద్ర ప్రభుత్వ పాలసీలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను అనాలోచితమనో, ఆలోచనా రహితమనో అనే అధికారం మన హౌజ్‌కి లేదు. కేంద్రాన్ని, ప్రధానిని విమర్శించడం కాని, పాలసీని విమర్శించే పద్ధతి కాని సభ గౌరవానికి, సాంప్రదాయాలకు భంగం కలిగిస్తుంది. కాబట్టి నా ప్రార్థన ఏమిటంటే "Impact of Demonetization on the State of Telangana" నా స్టేట్‌మెంట్ కూడా దానికే పరిమితమైంది. రాష్ట్ర ప్రభుత్వంగా మా అభిప్రాయాన్ని మేము చెప్పాము. పాత నోట్లు రద్దైన తరువాత మళ్లీ ఎన్ని కొత్త నోట్లు తెలంగాణ రాష్ట్రంలో మార్కెట్లోకి రిలీజ్ అయ్యాయి, తెలంగాణ ప్రజలు బ్యాంకుల్లో ఎంత మొత్తం జమ చేశారో చెప్పాము. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మీరు చెబితే హౌజ్ లీడర్‌గా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రధాన మంత్రి గారికి గాని, కేంద్రానికి గాని నేను తెలియచేస్తాను. దయచేసి ఎవరు కూడా పాలసీని విమర్శించే దిశగా గాని, కేంద్రాన్ని విమర్శించే దిశగా గాని చర్చించకూడదు. ప్రజలకేమైనా ఇబ్బందులుంటే సూచనలు చేయండి. As a leader of the House, I will carry it to the Government of India.

శ్రీ కె.జానారెడ్డి: ప్రభుత్వం ఒక పాలసీ తీసుకున్నప్పుడు ఆ పాలసీ వల్ల కలిగే పరిణామాల యొక్క పర్యవసానంగా వచ్చినటువంటి ఇబ్బందులే ప్రస్తుతం ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితి. ఆర్థిక మందగమనం, అనేక మంది ఉద్యోగాలు కోల్పోయి, ఇంకా అనేక మందికి ఉద్యోగాలు దొరక్క, కూలీ దొరక్క, చిన్న వ్యాపారులు వ్యాపారాన్ని సజావుగా సాగించలేని పరిస్థితి, పెళ్లిళ్లు చేసుకోలేనటువంటి పరిస్థితి, ఇలాంటి పర్యవసానాలు ఆలోచించకుండా తీసుకున్న నిర్ణయం. ముందుగా ఇలాంటి చర్యలు జరుగుతాయని ఊహించి, ఆ తరువాత వాటిని డిబేట్ చేసి సరి చేసుకుంటూ ఈ పాలసీ తీసుకోవడంలో అభ్యంతరం లేదు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఆహ్వానిస్తూనే ఆ నిర్ణయం వలన కలిగిన పరిణామాలను ఇబ్బందులను పాలసీ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి తెలియచేయాలని మేము సభలో చర్చిస్తున్నాము తప్పితే, ఒకవేళ మేము చెప్పేవి అనాలోచితంగా ఉన్నా, మా ఆలోచన తప్పన్నా మేము స్వీకరిస్తాము.

పాలసీని వ్యతిరేకించడం గాని, విమర్శించడం గాని మా ఉద్దేశం కాదు. లక్ష్యం చేరాలని కోరుకుంటూ, ఆ లక్ష్య సాధన దిశలో ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఇకముందు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, తీసుకునే చర్య ఇలా ఉంటే బాగుంటుందని మేము తెలియచేయడానికి ప్రయత్నిస్తున్నాము తప్పితే కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం ఎంత మాత్రం లేదని గౌరవ ముఖ్య మంత్రి గారికి, మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియపరుస్తున్నాను. మా బాధను ప్రజలు పడుతున్న ఇక్కట్లను తెలియచేస్తున్నాము తప్ప వేరే ఉద్దేశం కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నీ రైజ్ చేయవచ్చా చేయకూడదా అనే విషయానికి సంబంధించి గౌరవ సభకు ఒకటి నివేదిస్తున్నాను. 2013వ సంవత్సరంలో ఆనాడు ఉన్నటువంటి యు.పి.ఎ. ప్రభుత్వం 2005వ సంవత్సరానికి ముందున్న నోట్లను రద్దు చేయాలనే అంశం పార్లమెంటు ముందుకు చర్చకు వచ్చింది. ఆ రోజు ఆ చర్చలో భాగంగా

నాటి బి.జె.పి. అధికార ప్రతినిధి మీనాక్షి లేఖి, తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

12.40 మ. వారు రాజ్యసభ సభ్యులు. పార్లమెంట్‌లో వారు చెప్పిన అభిప్రాయాన్ని చెబుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఒక హంబుల్ అపీల్ ఏమిటంటే, వాస్తవానికి ఈ సబ్జెక్ట్ మన సభలో చర్చించే అంశం కాదు. ఇది మన పరిధిలో లేని అంశం. Once again, I am appealing to all the Members, మీనాక్షి లేఖి గారు రాజ్యసభ మెంబర్ అని వారే చెబుతున్నారు. వారు ఇప్పుడు ఇక్కడ లేరు. సభలో లేని వారి గురించి ఇక్కడ మాట్లాడడం మన సాంప్రదాయం కాదు. కొంతమంది సామాన్య ప్రజలు, కొంతమంది చిన్న వాళ్లు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందులో డౌట్ లేదు. ఆ కన్సర్న్ గురించి మనం కేంద్రానికి తెలియజేసి, నివారణా మార్గాలను తెలియజెప్పే విధంగా అర్థవంతమైన చర్చ చేస్తే బాగుంటుంది. యూపీఏ, ఎన్‌డీఏ పాలసీలు ఇక్కడవి కావు. ఇక్కడ యూపీఏ లేదు, ఎన్‌డీఏ లేదు. ఇక్కడ వేరే వ్యవస్థ ఉంది. మన పరిధి కాదు అది. కాబట్టి విజ్ఞులు, పెద్దలకు నా రిక్వెస్ట్ ఏమిటంటే, మీరు మాట్లాడవద్దని నా ఉద్దేశ్యం కాదు. ప్రజలు పడుతున్న బాధలు ఏమైనా ఉంటే చెప్పండి, తప్పకుండా దాన్ని క్యారీ చేద్దాము. కేంద్రానికి చెబుదాము. మాకు కూడా ఈక్వల్ కన్సర్న్ ఉంది. అంతవరకే తప్ప, సభలో లేని వ్యక్తులను, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న వారి గురించి ఇక్కడ మాట్లాడడం సబబు కాదు. దయచేసి ఆ విషయాన్ని తమరు రికార్డుల నుండి తొలగించాలి.

శ్రీ కె. జానారెడ్డి : కేంద్రప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల గురించి మనం అభినందించాము, సహకరించాము. ఇప్పుడు కూడా సహకరిస్తాము, అభినందిస్తాము. మీరు అర్థం చేసుకోండి. ఆ సభలో ఉన్న వారి గురించి నేను చెప్పడం లేదు. ఫలానా వారు ఈ విధంగా అభిప్రాయం చెప్పారని వారిని ఉదాహరణగా తీసుకుంటున్నాను. ఈ రద్దు మూలంగా అనేక ఇబ్బందులు వస్తాయి, సామాన్య ప్రజలు చాలా చిక్కులు ఎదుర్కొంటారు, ఇటువంటి తొందరపాటు చర్య వద్దు అని వారు స్టేట్‌మెంట్ చేశారు. అధికార ప్రతినిధిగా వారు స్టేట్‌మెంట్ చేశారు. ఇప్పుడు ఎదుర్కొంటున్న ఇక్కట్లను సభలో తెలియజేయవలసిన అవసరం లేదని మీరు అనుకుంటే, ఏది తీసివెయ్యాలో అదే రికార్డులను తీసివెయ్యండి, ఏది ఉంచాలి అని అనుకుంటే అదే ఉంచండి. మాకు అభ్యంతరం లేదు. వారు తీసేస్తే తీసెయ్యనివ్వండి. అంతర్గతంగా మనకున్నటువంటి బాధలను చెప్పుకుంటున్నాము తప్ప, ఎవరినో సమర్థించాలని, వ్యతిరేకించాలని కాదు. ఒక పాలసీని ఒక ప్రభుత్వం పెట్టినప్పుడు మా అభిప్రాయాలను చెప్పి, చాలా సేపు నిలువరిస్తాము. తరువాత మీ నిర్ణయానికి మేము కట్టుబడాలి, లేదంటే ఊరుకోవాలి. ఇప్పుడు జరిగేది కూడా అదే. నిజంగా పడుతున్న ఇబ్బందులను తెలియజెప్పడం పొరపాటు కాదని నేను భావిస్తున్నాను. సరే, ఏదైతే ఏంటి, ఈరోజు, ఈ విషయంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ బాధ్యతారహితంగా ఉందని అధికార ప్రతినిధి చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : జానారెడ్డి గారు మన పరిధికి, పరిమితికి లోబడి మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డి : ప్రజాభిప్రాయానికి లొంగి అనేక పార్టీలు ఈ విషయాన్ని లేవనెత్తినప్పుడు డెమోక్రటిక్ స్పిరిట్‌తో ఆగిపోయాము. అదే విషయాన్ని మేము ఇవ్వాళ రిక్వెస్ట్ చేస్తున్నాము. అంతకంటే ఏమీ లేదు. జీఎస్‌టి బిల్లు ఆనాడు సభలో పెట్టినప్పటికీ కొన్ని పార్టీలలో అభిప్రాయబేధాలు ఉండడం వల్ల ఆగిపోయారు. ఆ తరువాత ఎన్‌డీఏ ప్రభుత్వం వాటిని అటెండ్ చేసి అందరినీ కన్విన్స్ చేసిన తరువాత జీఏసిలో పెట్టడానికి మా పార్టీ సహకరించిన విషయాన్ని గుర్తించాలి. దేశ ప్రయోజనం కోసం చేసే ప్రతిచర్యని అభినందించాలి. అవసరమైనప్పుడు సహకరించాలి. అభిప్రాయాలను వ్యక్తపరచినప్పుడు కొంత ఆలోచించాలి. సబ్జెక్ట్ పెద్దది కాదు. ఒకటిరెండు విషయాలు మాకు తెలిసినవి తెలియజెప్పకపోతే బాగుండదు. ముందస్తు ప్రణాళిక అంటే, చిల్లర నోట్లను ముద్రించి తరువాత అవసరమైనటువంటి చిల్లరను ప్రజలకు అందుబాటులో ఉంచి ఆ తరువాత వీటిని రద్దు చేసి ముందుకు సాగితే ఇన్ని ఇక్కట్లు రాకపోయేవి అనేది నా ఉద్దేశ్యం. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. ప్రజలు పడుతున్న బాధలు, ఇబ్బందుల గురించి ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి వివరిస్తున్నాము, తెలియజేస్తున్నాము, సరిచేయడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మళ్లీ మీ ద్వారా మా అభిప్రాయాలతో ఈ విషయంలో లోటుపాట్లను సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాము. అంతకంటే ఏమీ లేదు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి అనేక విషయాలు ఏవైతే చెబుతున్నారో వాటి గురించి మీరు ఒకసారి ఆలోచిస్తే, దేశంలో నూటికి తొంభై శాతం పైగా వ్యవహారాలు నగదు లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. ఒకేసారి, జాతీయ విపత్తు కంటే ఎక్కువగా ఒక సునామీ కంటే ఎక్కువగా, ఒక తుఫాను కంటే ఎక్కువ ప్రజలు బాధపడుతున్నటువంటి విషయం మనకు బయటకు అర్థం

అవుతుంది. క్రింది నుండి పై వరకూ మీరు చూస్తున్నారు. చిల్లర లేక, బ్యాంకుల నుండి డబ్బు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఫార్మర్ పరిస్థితి ఘోరంగా ఉంది. 86-90 శాతం వరకూ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఉన్నారు. అందులో నలభై శాతం మందికే బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి. మిగతా వారికి లేవు. వారందరినీ బ్యాంకింగ్ సిస్టమ్‌కి అకస్మాత్తుగా లాగాలంటే ఇబ్బందికర పరిస్థితి. దీని విషయంలో, సులువుగా ఉండడానికి ఏ మార్గాలు అనుసరించాలి అన్న దానిపై కేంద్రప్రభుత్వం ఆలోచించాలి. మీ అందరికీ తెలుసు. రైతుకి రబీకి సంబంధించి లోన్ మంజూరు అయ్యింది. లోన్ మంజూరు అయినప్పటికీ, విత్తనాలు, ఎరువులు కొనుక్కోడానికి రోజుకు రెండు వేల రూపాయలు, నాలుగు వేల రూపాయలు తీసుకోవాలంటే ఆ సీజన్ అయిపోయినా సరే డబ్బు రాదు. ఎరువులు, విత్తనాలు కొనలేరు. రైతుకి ఈ సీజన్‌లో ఎంత నష్టం జరిగింది అనే విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. ఈ విధంగా ఎంతో మంది ఫార్మర్స్ ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా నేషనల్ లెవల్‌లో ఒక పెద్ద ఎకనామిస్ట్ ఏమన్నారంటే, దీని ద్వారా సుమారు 128-150 లక్షల రూపాయల వరకూ ఆర్థిక నష్టం జరిగే ప్రమాదం ఉందని చెప్పారు.

**12.50 ని.** అంటే ఈ దేశానికి లక్షన్నర కోట్ల రూపాయల లావాదేవీలను, ఆదాయాలను కోల్పోయే ప్రమాదం ఉంది. మొన్న పది లక్షల కోట్ల నోట్లు వస్తాయన్నారు, నిన్న పదమూడు లక్షల కోట్ల నోట్లు వచ్చాయి. మరో లక్షకోట్లు వస్తాయంటున్నారు. మొత్తం 15 లక్షల 25 వేల కోట్ల నోట్లు చలామణిలో ఉన్నాయి. మొత్తం లక్ష, లక్షన్నర కోట్ల నల్లధనం మిగులుతుందో, లేదో తెలియదు. లక్షన్నర కోట్ల రూపాయల నల్లధనాన్ని అరికట్టడానికి తీసుకున్న చర్యలవలన ప్రజలకు ఎంత ఇబ్బంది కలుగుతుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. కానీ ముందస్తు ఆలోచన చేస్తే బాగుండేదని నా అభిప్రాయం.

కార్డు ద్వారా స్వైపింగ్ గురించి మీరు కూడా ప్రయత్నం చేస్తున్నారు. స్వైపింగ్ ద్వారా నగదురహిత లావాదేవీలు జరపాలంటే మన దేశ జనాభాలో అక్షరాస్యులు కేవలం 60శాతం మాత్రమే. స్వైపింగ్ చేయాలంటే తప్పకుండా ఇంగ్లీషు వచ్చి ఉండాలి. ఒక్కోసారి నాకే చేయడానికి రాదు. అలాంటివారికి శిక్షణ ఇప్పించాలంటే ఎంత సమయం పడుతుందనే విషయం కూడా ఆలోచించాలి. మా ఆవిడ వారానికి ఒకసారి కూరగాయలు కొనుగోలు చేసేందుకు మార్కెటుకు వెళుతుంది కాబట్టి ఆమెకు స్వైపింగ్ నేర్పాలి. నగదు చలామణిలో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించాలి. మేకలు, గొర్రెలు కొనుక్కునేవారితోబాటు మార్కెట్‌లో నగదురహిత లావాదేవీలు నిర్వహించాలంటే వారికి ఎంత కాలం శిక్షణ అందించాలి? అలాంటివారు నగదురహిత లావాదేవీలు నిర్వహించడానికి కనీసం మూడు, నాలుగేళ్లు పడుతుంది. అందులో పర్‌ఫెక్ట్ కావాలంటే పది, పదిహేనేళ్లు పడుతుంది. నగదురహిత లావాదేవీలు పెంచడానికి ప్రయత్నం చేస్తూనే అవినీతికి ఆస్కారం లేకుండా అన్ని మార్గాలను మూసివేసేందుకు వెతకాల్సిన అవసరముంది.

సిద్ధిపేటనో, ఇబ్రహీంపూర్ గ్రామాన్నో పూర్తిగా నగదురహిత లావాదేవీలు జరిగే ప్రాంతాలుగా మార్చుతామని చెబుతున్నారు. పూర్తిగా నగదురహిత లావాదేవీలు జరపడానికి వీలు కాదని ఎకానమిస్టులు కూడా చెబుతున్నారు కాబట్టి మీరు చెబుతున్నది పూర్తిగా కాంట్రడిక్టరీగా ఉంది. (బెల్) ఇవాళ అరుణ చెప్పిన స్టేట్‌మెంట్ ఉన్నది. మనం ఆ వైపుగా ప్రయాణం చేస్తున్నాం కానీ పూర్తిగా నగదు రహిత లావాదేవీలు చేయడానికి వీలుకాదని చెబుతున్నాను. నగదు లావాదేవీలు ఉండాల్సిన అవసరాన్ని గుర్తించి నగదురహిత లావాదేవీలు నిర్వహించడానికి ఆలోచన, తగిన శిక్షణ కల్పించి ప్రజలకు అలవాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నించి తరవాత కేంద్ర ప్రభుత్వానికి సహకరించవచ్చు. కానీ ప్రస్తుతమున్న పరిస్థితులను పూర్తిగా గమనించాలి.

మన సమాజంలో నిరక్షరాస్యులైన రైతులు, అసంఘటిత కార్మిక రంగంలోనివారు ఎంత ఇబ్బందులు పడుతున్నారో మీరు రోజూ పరిశీలించి విశదీకరిస్తున్నారు, ఆలోచిస్తున్నారు కానీ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యాన్ని సాధించేందుకు మీరు కూడా సన్నద్ధమవుతున్నారు. అందుకు సంతోషం, మేం కూడా మీతో ఫాలో అవుతాం కానీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను సరిచేసుకొని సన్నద్ధం కావాలి తప్ప ఇక్కట్లను ఇక్కట్లుగానే ఉంచి దానిని పూర్తి చేస్తామంటే కుదరదు. ప్రజాప్రతినిధులందరూ ప్రజల ఇక్కట్లను తొలగించడానికి ప్రయత్నం చేయడం లేదనే భావన ప్రజలకు కలగకూడదనే నేను తెలియజేస్తున్నాను.

ఇంతకు ముందు సభా నాయకులు చెప్పినట్లు జిఎస్‌డిపి ప్రకారం 20వేల కోట్లు మన రాష్ట్రంలో చలామణికి అవసరమై ఉన్నది. కానీ 19వేల కోట్లు మాత్రమే వచ్చింది. ఇంకా వెయ్యి కోట్లు సర్క్యులేషన్‌కు అవసరమై ఉంది. కానీ మాకున్న సమాచారం ప్రకారం 17.5 వేల కోట్ల రూపాయలు మాత్రమే వచ్చింది. సుమారు 15లక్షల కోట్ల నోట్లలో నాలుగున్నర లక్షల కోట్ల నోట్లు మాత్రమే చలామణిలో

ఉన్నాయి. 15 లక్షల కోట్ల నోట్లు చలామణిలో ఉండే ఎకానమీలో కేవలం 25 శాతం నోట్లు మాత్రమే చలామణిలో ఉంటే ఆర్థికవ్యవస్థ ఎంత దెబ్బ తింటుందో ఒకసారి ఆలోచించాలి. ఎన్ని వ్యాపారాలు మూతపడతాయో, ఎంత మంది ఉపాధి కోల్పోతారో అసలు ఊహించలేని పరిస్థితి ఉంది. నగదు కొరతతో ప్రజలు ప్రభుత్వాలపై ఆందోళనలు చేసే పరిస్థితి ఉంది. వీటిని సరిచేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం కావాల్సిన అవసరముంది. మన రాష్ట్ర ప్రజలు పడే ఇక్కట్లను సరిచేయడానికి ప్రజలకు మనం సహాయంగా ఉండాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. పెద్ద నోట్ల రద్దువలన మన రాష్ట్రానికి ఆదాయం తగ్గలేదని ప్రభుత్వం చెప్పినందుకు సంతోషం. నోట్ల రద్దు ప్రభావం ప్రభుత్వ ఆదాయంపై పడకపోతే చాలా సంతోషం. ప్రభుత్వం నుంచి మనమైనా ప్రజలను ఆదుకోవడానికి కాస్త అవకాశం ఉంటుంది.

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, నోట్ల రద్దు ప్రభావం మన రాష్ట్రం మీద పడలేదని నేను చెప్పలేదు. నా స్టేట్‌మెంట్‌లో నేను అలా అనలేదు. మీరెక్కడైనా చదివారో కానీ నేను చేసిన స్టేట్‌మెంట్‌లో లేదు.

శ్రీ కె.జానారెడ్డి: నేను ఈరోజు పేపర్‌లో చూశాను. మీరు అలా అన్నట్లుగా వచ్చిందన్నాను. నోట్ల రద్దువలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మీరు కూడా చెబుతున్నారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, చిన్న మాట. జానారెడ్డిగారు ఇందాక ఒక పేరు చెప్పారు. ఇది సాధారణంగా జరిగే మామూలు నిర్ణయం కాదు, అసాధారణమైన నిర్ణయం. ఈ విషయంలో ఆర్థిక శాస్త్రవేత్తలు పలుదేశాలకు చెందినవారు పలు రకాలుగా చెబుతున్నారు. రాష్ట్రంలో సర్క్యులేషన్‌కు 20వేల కోట్ల కావాలని చెప్పారు. అది కరెక్ట్ కాదు. మన రాష్ట్రంలో సర్క్యులేషన్‌కు అవసరమైన మొత్తం 70వేల కోట్లు. ఇపుడు నోట్ల రద్దువలన అందులో 86శాతం నగదు చెల్లకుండా పోతుంది. నగదు రద్దు కేవలం మన తెలంగాణ రాష్ట్రానికే వచ్చిన సమస్య కాదు, దేశంలోని 29 రాష్ట్రాలు కూడా ఇబ్బంది పడుతుతున్నాయి. మన రాష్ట్రానికి చెందిన ఐఎఎస్ అధికారులు వేణుగోపాల రెడ్డిగారు, దువ్వూరి సుబ్బారావు గార్లు ఆర్‌బీఐ గవర్నర్‌లుగా పనిచేశారు. అదృష్టం కొద్దీ వారిరువురూ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉన్నారు. నగదు రద్దువలన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని వారిరువురినీ కలిసి మాట్లాడవలసిందిగా ఆదేశించాను. పెద్ద నోట్ల రద్దువలన మూడు నెలల కాలం ఇబ్బంది ఉంటుందని, టెంపరరీ ఫేజ్ ఉంటుందని, దాని తరవాత పాజిటివ్ డైరెక్షన్‌లో పికప్ అవుతుందని వారికున్న అనుభవం ద్వారా చెప్పారు. రాష్ట్ర ఆదాయంతోబాటు దేశ ఆదాయం మీద కూడా ప్రభావం పడుతుంది. ఒక త్రైమాసికంలో నోట్ల రద్దు ప్రభావం ఉంటుందని విశ్లేషకులందరూ కూడా చెబుతున్నారు. నగదు లావాదేవీలు జరుగుతుంటేనే ప్రభుత్వాలకు పన్ను రూపంలో ఆదాయం వస్తుంది. అది సింపుల్ లాజిక్. అవి తగ్గినపుడు స్లంప్ వస్తుంది. మన రాష్ట్రంలో అర్బన్ ప్రాంతం ఉంది కాబట్టి గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకంటె మనం కొంత మెరుగ్గా ఉంటాం. మన రాష్ట్రంలో, కర్ణాటకలో సుమారు 6 నుంచి 8 లక్షల మంది ఐ.టి ఉద్యోగులు ఉంటారు.

**1.00 మ.** ఈ చట్టం, ఈ విధానం లేనప్పుడు కూడా వారు బ్యాంకు కార్డులు, ఆన్‌లైన్ విధానాన్ని ఉపయోగించారు. అంతకుముందు నోట్ల రద్దు తరువాత ఈ రోజు వరకు బ్యాంకుల ద్వారా నగదు రహిత లావాదేవీలు జరుపుతున్న రాష్ట్రాల్లో అబ్జల్యూట్ ఫిగర్ చూస్తే గుజరాత్ మొదటగా ఉంది, పర్ థౌసండ్ చొప్పున లెక్క చూస్తే తెలంగాణ నెం.1 స్థానంలో ఉన్నది. మనకు ఇతరులకు వచ్చినంత ఇబ్బంది రాకపోవచ్చు కానీ కొంతవరకు ఇబ్బంది వస్తుంది. ఇబ్బందులు ఎదుర్కోవటానికి సిద్ధ పడాలని పెద్దలు జానారెడ్డి గారు సూచించిన మేరకు మనం వంద శాతం సిద్ధపడాల్సిందే, ఆ సమయం వచ్చినప్పుడు నేను వారి నుంచి, అన్ని పార్టీల సలహాలు తీసుకోవాల్సిందే, మనందరం కలిసి కంబైన్డ్‌గా ఎఫర్ట్స్ చేయాల్సిందే.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, నేను బహిరంగంగా బాధపడుతుండగా ముఖ్యమంత్రి గారు అంతర్గతంగా బాధపడుతున్నారు. ఈ రెండింటిని ఎక్కడో ఒక చోట కలిపి అందరి బాధలు తీర్చడానికి ప్రయత్నం చేయాలనేదే దీని యొక్క సారాంశం. మీకు కొంత మంది ఎకానమిస్టులు చెప్పిన సలహాలను తీసుకువచ్చి మీరు ఇక్కడ చెబుతున్నారు. నాకు కొంత మంది ఎకానమిస్టులు చెప్పింది ఈ రెండింటిని కలిపి ఏది బెటర్ అనేది చూసుకుంటే బాగుంటుంది. మీరు చెప్పిన 70,000 కోట్ల రూపాయలు మొత్తం సర్క్యులేషన్‌కి సంబంధించింది. 20,000 కోట్ల రూపాయల సర్క్యులేషన్ విషయం ఏమంటే మనకు ఉన్న జిఎస్‌డిపిలో 4 శాతం లేదా 5 శాతం సర్క్యులేషన్‌లో ఉండాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. మన జిఎస్‌డిపి ప్రకారం నోట్లు రద్దయిన తరువాత రూ. 20,000 కోట్లు సర్క్యులేషన్‌లో ఉండాల్సి ఉండగా, రూ. 19,000 కోట్లు సర్క్యులేషన్‌లో ఉందని మీరు చెప్పినందున మరొక రూ.1000 కోట్లు తక్కువగా ఉందని అనుకుంటున్నాను. నిన్న మొన్నటి వరకు రూ. 17,500 కోట్లు వచ్చిందని, ఇంకా రూ.2500 కోట్లు రావాలని

కొంత మంది తెలియజేశారు కావున దానిని మనం సరిచేసుకుందాము.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మన దేశంలో బ్రాడ్ ఫిజికల్ పాలసీ కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నది. కావున, మనం ఆ విషయంలోకి వెళ్లము. మనకు వచ్చిన రెవల్యూషన్ ప్రకారం అంకెలను చూస్తాము. ఫ్యాక్ట్ ఆఫ్ ద మ్యాటర్ ఏమనగా రాష్ట్రాలకు GSDP – గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడ్యూస్, దేశ స్థాయిలో జిడిపి–గ్రాస్ డొమెస్టిక్ ప్రొడ్యూస్ ఆఫ్ కంట్రీ ఉంటుంది. అసెస్‌మెంట్ ప్రకారం ఇండియన్ జిడిపి 140 లక్షల కోట్లు. ఈ విషయంలో ఇంతకు ముందు మీరు చెప్పింది కరెక్టే. పర్సెంటేజీలో కొంత తేడా ఉంది. దీనిలో క్యాష్‌పోర్షన్ 12 శాతం. బంగారు నిల్వలు, అగ్రికల్చర్ ప్రొడ్యూస్, పారిశ్రామిక ఉత్పత్తులు, మనకున్న అసెట్స్ అన్నీ కలిపి 140 లక్షల కోట్లు ఉంటుంది. దీనిలో 12 శాతం క్యాష్ పోర్షన్ ఉంటుందని కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బిఐ అధికారక లెక్కలు తెలియజేస్తున్నాయి. Cash portion of GDP 12 percent. ఆ ప్రపోర్షన్‌లోనే సుమారు 6 లక్షల కోట్లు మన తెలంగాణ జిడిపి ఉంటుంది. అందులో 12 శాతాన్ని తీసుకుంటే 70,000 కోట్ల రూపాయలుగా వస్తుందని ఆర్‌బిఐ లెక్క తేల్చింది. ఇది నా ఫిగర్ కాదు.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు 15,25,000 కోట్ల రూపాయలు సర్క్యులేషన్‌కు గాను 4.5 లక్షల కోట్లు మాత్రమే సర్క్యులేషన్‌లో ఉన్నది. కావున మొత్తంలో 25 శాతమే డబ్బు మాత్రమే సర్క్యులేషన్ ఉంది. అదేవిధంగా మన 70,000 కోట్ల రూపాయాల్లో 25 శాతం అనగా సుమారు 20,000 కోట్ల రూపాయలు సర్క్యులేషన్‌లో ఉండాలి. కానీ, రూ.19,000 కోట్లే సర్క్యులేషన్‌లోకి వచ్చాయి. మరల కేంద్రంతో మాట్లాడండి మరో వెయ్యి కోట్లు రప్పించడానికి ప్రయత్నం చేయండి. మీకు సమాచారం వచ్చిన తరువాత మరల నాకు చెబుతారు. మనం ఆ విషయాన్ని సరిచేసుకుందాము. దీని యొక్క పరిణామంలో ప్రజలు కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు, సంపన్నుల నుంచి పేద వాడి వరకు పడుతున్న బాధలు అంత ఇంతా కాదు. ఆ ఇబ్బందిని సరిచేయాలి. నాకు మరియు మీకు కూడా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. నేను బ్యాంకు వెళ్లినప్పుడు ఒక రోజు 8000 రూపాయలు మరొక రోజు 24,000 రూపాయలు ఇచ్చారు. నేను హాస్పటల్‌కు వెళ్లినప్పుడు ఒక పేషంట్ నా దగ్గరకు వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నానని, 10,000 రూపాయలు కావాలని అడగ్గా నేను అలవాటు ప్రకారం నాలుగు నోట్లు తీసి 4000 రూపాయలే ఉన్నాయని ఇచ్చాను. కానీ, ఆ నాలుగు కూడా రెండు వేల నోట్లని మొత్తం 8000 రూపాయలు ఉన్నాయని అతను చెప్పారు. అంత వరకు తీసుకోమని చెప్పాను. ఇబ్బంది ఆ స్థాయిలో ఉందని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌ద్వారా లేదా డిసిసిబిలు, బ్యాంకుల ద్వారా సప్లై చేస్తామని చెప్పినట్లుగా జరుగుతున్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించి ఆ విధంగా జరిగేలా చూడాలని, రైతాంగానికి లోన్స్ ఇచ్చి సీజన్‌కు ఇబ్బంది జరగకుండా చూడాల్సిన అత్యవసరం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వమైన మొదటగా ఈ విధంగా చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తెప్పించడమో లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించి రైతులకు అందజేసి వ్యవసాయాన్ని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఆలస్యంగా కురిసిన వర్షాలు మరియు రెండు సార్లు పంటలు పండని పరిస్థితి వల్ల రైతులు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నారు. కావున, దానిని వెంటనే సరిచేయాల్సి ఉంది. సర్క్యులేషన్‌కు వీలుగా మరింత డబ్బును పంపించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. నేను ఏ సూచన చేయలేదని అనుకుంటారని, లేమాన్‌గా అర్థమైన సూచనను చేస్తున్నాను. ఐడిఎస్ స్కీములో సెప్టెంబర్ వరకు 45 శాతం ట్యాక్స్‌ని అనౌన్స్ చేశారు. ఆ తరువాత నోట్లను రద్దు చేయబోతున్నామని, ఎవరైన నల్ల డబ్బు, అన్‌అకౌంటెడ్ మనీ ఉన్నవాళ్లు ఈ 45 శాతం ట్యాక్స్‌ని కట్టుకోమని చెప్పి రెండు నెలల గడువిచ్చి రద్దు చేస్తే నిజంగా ట్యాక్స్‌వచ్చేది, ఆ తరువాత నల్లధనం అరికట్టినట్లుగా ఉండేది. పెద్ద నోట్లు రద్దు చేయాలనే లక్ష్యానికి చేరుకునే వారమని అనిపిస్తోంది. ఇటువంటి ప్లాన్‌ని ఆలోచించారా లేదా? అన్‌అకౌంటెడ్ మనీ, ఆధారం లేని డబ్బుకు ఈ ఏడు ఆదాయంగా చూపించి 30 శాతం ట్యాక్స్ మరియు సర్ చార్జ్‌గా డబ్బు కట్టాలంటే బ్యాంకులకు రావాల్సిన లక్షకోట్లు ట్యాక్స్ రూపంలో వచ్చేది. ఆ తరువాత నోట్ల రద్దు జరిగేది. అవినీతి అంతమొందించడానికి మార్గంగా ఉండేది. నగదు లావాదేవీలు తగ్గించడం వల్ల ప్రయోజం జరుగును. ఈ రెండు నెలలు కూలీలకు, రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేవి.

**1.10 ము.** ఏది ఏమైనా ఈ ఇబ్బందులను బాధలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన నగదు రహిత లావాదేవీలు చేయడానికి మీరు సహకరించాలని, ఈ ఇక్కట్లను తప్పించడానికి ఇప్పటికే కొన్ని పరిష్కారమార్గాలు ఇచ్చానని చెప్పారో అది చేస్తే రాష్ట్రానికి ఉపయోగకరంగా ఉంటుంది. పరిష్కారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి మళ్లీ మళ్లీ చెప్పాలి. పరిష్కారం కాకపోతే తప్పనిసరిగా

కేంద్ర ప్రభుత్వాన్ని సవాల్ చేయాల్సిన అవసరం, ప్రజల తరపున మాట్లాడాల్సిన అవసరం ఉంది. అందుకు మా అందరి సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎటిఎమ్‌ల వద్ద నిలబడి నిన్న మొన్న కొంత మంది చనిపోయిన వారికి, అంతకు ముందు చనిపోయిన వారికి కండోలెన్స్ తెలిపి వారికి కొంత నష్ట పరిహారం చెల్లించి ఉపశమనం కలిగిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్టు ఇది రాష్ట్రప్రభుత్వ నిర్ణయం కానప్పటికీ, మనందరం కలిసి ఇబ్బందిని గురించి సభలో చర్చించుకోవాలని నిర్ణయం తీసుకున్నాము. ఈ నోట్ల రద్దు అంశం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో అందరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా 2014 సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొన్ని ప్రధాన అంశాల మీద ప్రజలు, ప్రచార సాధనాలు, రాజకీయ విశ్లేషకులు, రాజకీయ మేధావులు, రాజకీయ పండితులు దృష్టిని కేంద్రీకరించారు. అవినీతిని అరికట్టాలని అన్ని వర్గాల ప్రజలు ఆరోజు అధిక ధరలను అరికట్టాలని, సుస్థిరమైన, సమర్థవంతమైన పరిపాలన రావాలని, నల్ల ధనం పూర్తిగా నిర్మూలన జరగాలనే నాలుగు అంశాలు దేశమంతా జరిగిన ప్రచారంలో కీలక పాత్ర పోషించాయి. ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి ఎన్‌డిఏ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వము మంచి పరిపాలన ఇస్తామనే హామీ ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డిగారూ, ఈ నిర్ణయం, దాని ప్రభావం, దానికి సంబంధించిన సూచనలు ఏమైనా ఉంటే అంత వరకే మన సభ పరిధి అనుకున్నాము. గౌరవ సభ్యులందరి ఏకాభిప్రాయంతోనే ఈ చర్చను చేపట్టాము. అంత వరకు మాత్రమే పరిమితమవ్వండి. దేశానికి సంబంధించిన విషయాలు చర్చించడానికి అనువైన సమయం కాదు.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, నోట్ల రద్దు కారణంగా ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమే. ఏదైనా మంచి పని జరుగుతున్నప్పుడు ఉదాహరణకు మనం తెలంగాణ ఉద్యమం నిర్వహించినప్పుడు 42 రోజులు సకల జనుల సమ్మె చేశాము. అనేక త్యాగాలు, అనేక బలి దానాలు చేసిన తరువాత మనకు తెలంగాణ వచ్చింది. దేశంలో అవినీతి రహిత వ్యవస్థ రావాలన్నప్పుడు కచ్చితంగా మన రాష్ట్రంలో కూడా కొన్ని ఇబ్బందులు వస్తాయి, ఇంత జరుగుతున్నప్పటికీ ప్రసార సాధనాల్లో ఇంత ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు ఆందోళన చేయడం లేదు. ప్రజలు నవ్వుకుంటూ తమ బాధలను స్వీకరిస్తూ, మంచి విధానం రావాలి అందుకు సమర్థిస్తున్నామని ప్రజలు చెబుతున్నారు. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు గ్రామాల్లో ఉన్న మహిళలు బ్యాంకు అకౌంట్లు ఏ విధంగా నిర్వహిస్తారని అన్నారు. కాని కోట్లాది మహిళలు పొదుపు సంఘాల ద్వారా బ్యాంకుల మెట్లు ఎక్కి ప్రతి నెల పొదుపు చేసుకుంటూ, ఋణాలు తీసుకుంటూ అలవాటు చేసుకున్నారు. అదే విధంగా నగదు రహిత నిర్మాణం చేయడానికి అవకాశం ఉంది అని చెప్పడానికి నేను ఈ ఉదాహరణ చెప్పాను. పెద్ద మొత్తాల్లో ట్యాక్స్ కట్టని వారు ఉన్నారు. వీటన్నింటిని అధిగమించాల్సిన అవసరం ఉంది. అవినీతి రహిత వ్యవస్థ నిర్మాణం కోసం తెలంగాణ ప్రజలు కూడా అన్ని రకాలుగా సహకరిస్తారని చెప్పడం కోసం ఈ విషయాన్ని చెప్పాను. గ్రామీణ ప్రాంతాల్లోనూ, రైతులకూ కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. వాటన్నింటినీ ప్రజలు అధిగమిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్షన్స్ సమయంలో పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, రాజకీయ పార్టీలు తమ తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. భారత దేశంలో కరెన్సీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, ఒకవేళ చలామణిలో ఉన్న డబ్బుపై నియంత్రణ కోల్పోతే ఇబ్బందుల్లో పడతారని, ధరలు పెరిగిపోతాయని, పాలన అదుపు తప్పుతుందని, రాజ్యాంగ నిర్మాత అయిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రాయల్ కమీషన్ ముందు రాజ్యాంగం రూపొందిస్తున్నప్పుడే రాశారు. ప్రజలు కూడా అర్థం చేసుకున్నారు, సహకరిస్తున్నారు. ఇది ఎవరికీ స్వార్థపూరిత కార్యక్రమం కాదు. దేశంలో రానున్న రోజుల్లో ట్యాక్స్ పేయర్స్ అందరినీ ఈ పద్ధతిలోకి తీసుకు వచ్చినట్లైతే, దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడినట్లైతే, దేశంలో పేద వాడికి మేలు జరుగుతుంది కాబట్టి, అందరూ సమర్థించాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రానికి కూడా రానున్న రోజుల్లో ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగినప్పుడు ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రజలు రిజల్ట్ ఓరియంటెడ్ పాలనను కోరుతున్నారు. అభివృద్ధిలో ప్రపంచమంతా పోటీ పడుతున్నది. అందరం ఈ అభివృద్ధిలో భాగస్వాములం కావాల్సిన అవసరం ఉంది. ఎక్కువ ట్యాక్స్ కట్టేవారిలో ఉద్యోగస్తులు మాత్రమే ఉన్నారు. మిగిలిన నల్ల వ్యాపారస్థులు ట్యాక్స్ కట్టడం లేదు. కాబట్టి, ట్యాక్స్ కట్టని వారినందరినీ ఈ విధానంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అందుకు పెద్ద నోట్ల రద్దు ఉపయోగ పడుతుందని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నోట్ల రద్దు వెనుక అనేక లాభాలు ఉన్నాయన్న విషయం మనందరు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు పడుతున్న ఇబ్బందుల వెనుక గతంలో ఉన్న ఇబ్బందులను అధిగమించి ఏ రకంగా ముందుకు పోతుందో ప్రజలు అర్థం చేసుకుని నవ్వుకుంటూ, కష్టాలను

దిగమింగుకుంటూ ముందుకు వెళుతున్నారు. మన రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు వస్తాయి, బ్యాంకు ఋణాలు అందరికీ ఇవ్వడానికి అవకాశం ఉంది. రానున్న రోజుల్లో ఋణాల మీద వడ్డీ కూడా తగ్గుతుంది. ఈ రోజు ఎవరైనా మధ్య తరగతి ప్రజలెవరైనా ఇల్లు కొనుకోడానికి అవకాశం ఉందా అంటే లేదు. భూముల ధరలు ఎందుకు విపరీతంగా పెరిగిపోతున్నాయంటే భూముల వ్యాపారంలో నల్ల డబ్బు కీలక పాత్ర పోషిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టి ఇవ్వలేకపోతున్నాము. బ్లాక్ మనీ తగ్గినట్లైతే రానున్న రోజుల్లో ప్రతి పేద వానికి ఇల్లు కట్టించి ఇవ్వడానికి అవకాశం వస్తుంది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రానికి కూడా లాభాలు ఉంటాయి కాబట్టి మనమందరం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**1.20  మ.** ప్రస్తుతం భూముల రేట్లు సాధారణమైన రీతిలో కాకుండా అసాధారణంగా ఉన్నాయి. ప్రభుత్వం ఏ రేటును నిర్ణయిస్తుందో ఆ రేటు ప్రకారం పన్ను కడతారు. నల్లధనం వల్ల భూముల రేట్లు పెరుగుతున్నందుకు సంతోషపడవచ్చు కాని ప్రజలకు ఉపయోగం లేదు, పన్నుల రూపంలో ప్రభుత్వానికి లాభం రాదు. కాని నల్లధనం చేతులు మారుతోంది. వీటన్నిటిని అరికట్టవలసిన అవసరం ఉంది. పన్నులు సరిగా కడితే దేశాభివృద్ధి పెరుగుతుంది. ప్రజలు తాత్కాలికంగా ఇబ్బందులకు గురౌవుతుండవచ్చు. ప్రధానమంత్రి గారు యాభై రోజుల వరకు ఇబ్బందులు ఉంటాయని చెప్పారు. కాని ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రజలకు సంబంధించిన ఒక పైసా కూడా ఎక్కడికీ పోదు. రైతులకు, పేద ప్రజలకు డబ్బు సత్వరమే అందకపోవచ్చు. కాని డిసెంబరు 31 తరువాత ఈ సమస్యను అధిగమిస్తాము. 83 నుంచి 85శాతం ఉన్న పెద్ద కరెన్సీని రద్దు చేయడం వల్ల ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమే. కాని ప్రజల ఒక్క పైసా ఎక్కడికి పోదు. బంగారంపై ఉన్న చట్టంలో మార్పు రాలేదు. అనేక రకాల తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయి. శాసనసభలో ముఖ్యమంత్రి గారు చేపడుతున్న ఈ చర్చ ద్వారా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులే తప్ప, శాశ్వతంగా వారి కుటుంబాలకు, పిల్లల భవిష్యత్తు బావితరాలకు, దేశానికి, రాజకీయ వ్యవస్థకు కాని, దేశాభివృద్ధికి కాని, వైద్య, వ్యవసాయ రంగాలకు మేలు జరుగుతుందనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ప్రధానమంత్రి తీసుకున్న అసాధారణమైన అద్భుతమైన నిర్ణయానికి ప్రజలు మద్ధతు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా, ప్రజలు శాంతియుతంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మొట్టమొదటిసారిగా పేదవాడు నవ్వుతున్నాడు, ఎందుకంటే నల్లకుబేరులు, స్మగ్లర్లు ఏడుస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు పెద్దనోట్ల రద్దుపై తీసుకున్న నిర్ణయానికి స్వాగతం పలుకుతున్నారు. పెద్దనోట్ల రద్దు తరువాత ఖర్చులను గమనిస్తే ప్రజలు డబ్బును ఆదా చేసుకునే ఆలోచన ప్రజలకు వస్తుంది. ప్రజలను మేల్కొలిపే కార్యక్రమం కనుక తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నదేమంటే, దేశహితం కోసం చేపట్టిన మంచి కార్యక్రమం, అవినీతి రహితమైన కార్యక్రమం, రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపేంచే కార్యక్రమం కనుక అందరూ సహకరించి ప్రభుత్వానికి అండగా నిలవాల్సిందిగా, కష్టాల నుంచి అధిగమించాల్సిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేయవలసిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలకు కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ వారికి అండగా శాసనసభ్యులందరూ నిలబడి వారి వారి నియోజక వర్గాల్లో ప్రజల ఇబ్బందులను అధిగమించే విధంగా చూడాలని, దేశాన్ని రానున్న రోజుల్లో మంచి అభివృద్ధి దిశలో తీసుకువెళ్లాలని తెలియచేస్తున్నాను. భారతదేశంలో కుంభకోణాలు, అవినీతి కుట్రలు జరుగుతాయని, అన్నిటి నుంచి బయట పడాలని

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

గుమ్మడికాయల దొంగలెవరంటే భుజాలు తడుముకున్నట్లుంది వీరి (కాంగ్రెస్ పార్టీ) పని. దేశంలో ఉన్న వ్యవస్థను మార్చాలంటున్నాము తప్ప, ఏ పార్టీ చేసిందని అనడం లేదు. పెద్దనోట్ల రద్దు తరువాత దేశంలో ఏ రకంగా రిజర్వు బ్యాంకుల నుంచి డైరెక్ట్‌గా డబ్బును తెచ్చుకున్నటువంటి మహానుభావులు ఈ దేశంలో ఉన్నారు. ప్రజలకు చేరవలసిన డబ్బు, ఎటిఎమ్‌లకు చేరవలసిన డబ్బు దారి మళ్లుతున్న సంఘటనలు చూస్తున్నాము. నల్లధనాన్ని, అవినీతిని, ఉక్కుపాదంతో అణచివేయవలసిన అవసరం ఉంది. ఈ దేశంలో పేదవాడికి మేలు జరగవలసిన అవసరం ఉంది. పేదవాడి కష్టాలు దూరం కావల్సిన అవసరం ఉంది. 70 సంవత్సరాల తరువాత కూడా ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించలేకపోయారు. రానున్న రోజుల్లో దేశానికి మేలు జరగాలంటే నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayan-gutta): Hon'ble Speaker Sir, I thank you very

much for giving me this opportunity to speak on demonetization and the affects and impact on the people of Telangana. I also thank the Hon'ble Chief Minister for accepting the demand of having the debate on this subject.

To begin with firstly I would say that any citizen of this country, the great India, will not oppose any move which is against black money or no citizen will oppose any move which is being taken by the Government to clear the bogus counterfeit of the notes.

یہ جو جعلی نوٹ ہوتے ہیں، ان کے خلاف اگر کاروائی کرتے ہیں تو میں نہیں سمجھتا کہ ملک کا کوئی شہری اس کے خلاف جائے گا۔ اس کے ساتھ ہی ساتھ میں یہ بھی ضرور کہوں گا کہ ہندوستان کا کوئی بھی شہری، اگر terrorism کے خلاف کوئی کاروائی کر رہا ہے، کوئی حکومت یا پارٹی یا کوئی فرد تو اس کے خلاف بھی کوئی نہیں جائے گا۔ اور اگر میں آج یہاں پر آپ کے سامنے کھڑا ہوں اور اگر کچھ حقائق کو ایوان کے سامنے لاتے ہوئے بتانا چاہتا ہوں تو مجھے یہ نہ کہا جائے کہ یہ بھی دیش دروہی ہے یا anti national ہے یا ملک کے خلاف ہے، کیونکہ جب ہم کسی بات پر تنقید کرتے ہیں تو آج کل اس ملک کا مزاج بن چکا ہے کہ بی جے پی جو بھی بولے گی وہی nationalism ہے، اور بی جے پی کے خلاف جو بھی بولے گا وہ anti national ہو گیا۔ تو ٹھیک ہے، اگر کوئی ایسا سمجھتے ہیں تو سمجھنے دیجئے لیکن صاحب۔۔۔

I was just listening to the reply given by the leader of the House Sri K.Chandrasekhar Rao

جو GDP اور GSDP کے بارے میں Leader of Opposition کو بول رہے تھے اور کہہ رہے تھے کہ 140 لاکھ کروڑ جو ہمارے ملک کا GDP ہے پھر ریاست کے بارے میں cash کے بارے میں، اور اس کا 18% of GDP بتا رہے تھے کہ وہ cash circulation میں ہے۔

I 100% agree with him. He also said these are not his figures but the figures of the Reserve Bank of India.

صاحب، اگر ہم 140 لاکھ کروڑ کا اگر 12% لیتے ہیں جو ای ایم صاحب نے کہا ہے تو یہ 12% کتنا ہوتا ہے؟ 12% ہوتا ہے قریب 18 لاکھ کروڑ۔ change 17.5 تقریباً 18 لاکھ کروڑ تک ہوتا ہے۔ صاحب، اب جب یہ کہا گیا کہ یہ black money کے خلاف ایکشن ہے تو سوال یہ ہے کہ Reserve Bank already میں چار لاکھ کروڑ روپے تھے banking system کو چلانے کے لئے، اور اس کے بعد 70 ہزار کروڑ روپے بینکوں میں تھے۔ تو یہ تقریباً 4 لاکھ 70 ہزار ہو گیا۔ کل سپریم کورٹ میں حلف نامہ دیا گیا اور کہا گیا کہ۔۔۔

1.30 మ. Almost 13.00 lakh crores of rupees have been received in the Banks. 13 plus this 470.

یہ کتنا ہو گیا صاحب؟ 1770 تو۔۔۔

It has almost covered that amount. So, the question which arises is – where is the black money? Which is the black money. When is that money going to come? How it is going to come?

جو بھی حکومت کا estimate تھا، اس سے زیادہ پیسہ آ جائے گا بینکس میں۔ اور پھر جب بولا گیا تھا کہ اس کا dividend دیں گے، اس کو جن دھن اکاؤنٹ میں ڈالیں گے، تو میں نہیں سمجھتا کہ کوئی پیسہ کہیں سے بھی آنے والا ہے۔ یہ جعلی نوٹوں کے بارے میں کہا گیا۔۔۔

As per my knowledge and as per the RBI Statement which I have read recently

یہ سارے اتنے cash میں ہے۔

They said the total counterfeit currency is Rs.9.00 lakh crore.

اور اب تک duplicate notes کتنے آئے بولے تو یہ بول رہے ہیں شائد 2.5 crores آئے ہوں گے اب تک۔ پھر بولتے ہیں کہ terrorism کے خلاف ہیں۔ ٹھیک ہے اس معاملہ میں سب ایک ہیں۔

We want to fight terrorism.

دہشت گردی کے خلاف بولیں۔ صاحب، کیا ہوا؟

After the Surgical Strike, I have the details, how many soldiers have died and how many people have died?

MR. SPEAKER: Let us confine to our subject.

SRI AKBARUDDIN OWAISI: I am confining to the subject only. I am just giving an example. I am just giving my views on the statement of the Hon'ble Leader of the House. He said 'terrorism'. We would also like to fight against terrorism. After surgical strike there have been more than 400 ceasefire violations, 70 Security Forces and 120 Civilians have been injured. The question which arises is:

یہ دہشت گردی میں بھی آج ناکام ہو گئے۔ وہ لوگ جو کہتے تھے کہ 56 انچ کا سینہ ہے، کیا ہوا؟ کون سا سینہ؟ اس کے ساتھ ہی ساتھ صاحب۔۔۔

جناب اسپیکر (Mr.Speaker): اکبر صاحب! کل بی اے سی میٹنگ میں آپ بھی تھے، اپنا jurisdiction تک ہے اتنی ہی بات کریں گے بولے تھے۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! سی ایم صاحب نے Statement دیا ہے، اور وہ جو جواب دئے، اس میں سی ایم صاحب نے ایک اور بات کہی کہ politics سے corruption کو نکالنا ہے۔ کیسے نکالیں گے صاحب corruption؟

(INTERRUPTIONS)

If everybody is sincere and committed, I would say, after the end of this Debate, let us move for Resolution asking the Government of India to stop collecting money in the name of Political Party.

آج سب سیاسی پارٹیاں amounts collect کرتے ہیں۔

The analysis made by the Income Tax Department as per the data provided by the Associate Democratic Reforms shows that by 2015 – just two political parties viz., Congress and BJP have collected Rs.5,450.00 crores from unknown sources.

MR. SPEAKER: That is not our subject. I am appealing. Please confine to the subject.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب، تین ہزار کروڑ۔۔۔

SRI K. CHANDRASEKHAR RAO: Speaker Sir,

کل آپ کے ساتھ بی اے سی میٹنگ میں جو طئے ہوا تھا، demonetization کا impact ہماری ریاست پر کچھ ہے کیا؟ ہے تو کس حد تک ہے، کیا ہے، اس پر discussion کر کے کچھ سفارش کرنے کی کوشش کریں گے بول کر ہم نے سوچا تھا۔ بی جے پی کتنا پیسہ جمع کیا، کانگریس کتنا پیسہ جمع کیا، یہ discussion اس کے لئے نہیں ہے۔

Let us restrict ourselves. I humbly request all the Hon'ble Members – let us not go into the subject which is not pertaining to this House.

اپنے agenda میں جو کہا گیا، ہم اس حد تک محدود رہیں، وہ اچھا رہے گا۔ میں اکبر صاحب سے بھی گزارش کرتا ہوں، جانا ریڈی صاحب سے بھی گزارش کی تھی۔۔۔

I will make an appeal to all the Hon'ble Members. We have our own limitations. We can't go beyond that. Let us restrict ourselves to the Agenda which is decided by the Hon'ble Speaker.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I am strict to what has been decided by the BAC, but at the same time, I would have to give my views on the statement made by the Leader of the House. That is what I am trying to do. I am not deviating.

The term 'Political corruption' was used by the Leader of the House in his statement. I am just giving my views on that. I am enlightening to the House and also to the Nation and to the people of the State. The people who are talking about corruption have themselves collected this much money from individuals. So, is there really a fight against corruption? It is surprising that the Communist Party also collected Rs.471.00 crores, Mayawathi collected Rs.448.00 crores and ……….

(INTERRUPTIONS)

MR. SPEAKER: Let us confine to our subject. We have our own limitations. Please come back to the subject.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! ایم آئی ایم کا اس میں ایک پیسہ بھی نہیں ہے۔ ہے تو آپ لے لو صاحب۔

According to the Election Commission of India, both BJP and Congress together spent Rs.1200.00 crores in the Elections. Is this not the Black Money which is being spent? These Political Parties are just making the innocent citizens of this Country to stand in the line, die in the line and give birth in the line. They say they are fighting against corruption. If they really want to fight against corruption, they should stop their own corruption first. They should stop collecting money from individuals in the name of political party. This is the most important.

Moreover, this has nothing to do with fighting against corruption, black money, terrorism, counterfeit notes. It was just to bail out the collapsing Banking system of this country and also to bail out the Corporate Houses of this country. Nobody else has been benefited by this.

Who has been benefited Sir? The common man is suffering.

(INTERRUPTIONS)

The BJP Government says that it has released 5.5 lakh currency notes in Rs.500 and Rs.2000 denominations into circulation by RBI. The question arises is – why did they print 5.5 lakh currency notes after coming into power? It was just to bail out the Corporate Houses. What are the NPAs? Coming to the State, the State in SLBC Meeting says that there are Rs.35,000 crore NPAs. The Defaulter Loans have been waived off by the BJP and in line is Rs.8.00 lakh crore - total Rs.10.00 lakh crore in our country is waived off.

SRI K. CHANDRASEKHAR RAO: Sweeping remarks against any Government is not desirable. As far as I know, Government of India has not waived off any loan. It is only the system of Banking which follows certain measures. Let us not make sweeping remarks.

Again and again I am requesting the Hon'ble Members through you not to make sweeping comments on any individual or on Prime Minister or on Government of India. Because, that does not fall within our jurisdiction. That is not part of our discussion. Let us restrict ourselves to the subject.

**1.40 మ.**

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): جناب اسپیکر صاحب ! میں آپ سے عرض کر رہا ہوں کہ آپ کا جو ووٹ آیا تھا، میں اسی ووٹ کے اوپر ہوں۔ میں ووٹ سے نہیں ہٹ رہا ہوں صاحب۔ صاحب، ایک آدھ جملہ تو میں بول سکتا ہوں۔ این پی ایز کے بارے میں نہیں بولنا چاہئے؟

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): Banking system ہے۔ آپ نے کہا کہ NPA میں لون معاف کر دئے، بجائے معاف تو نہیں کئے۔ جو حق نہیں ہے اس کو کیسے بول سکتے؟

It cannot go into the records of our House.

మిస్టర్ స్పీకర్‌: మనకు ఒక లక్ష్యం పరిమితి ఉంది, ఒక పద్ధతి ప్రకారం వెళ్లాలనుకున్నాము, కాబట్టి ఆవిధంగా నడుచుకుందాము. సభలో హుందాగా ఉండాలనుకున్నాము, ఆ విధంగా ఉందాము.

(ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ గారి నుంచి అంతరాయం)

(Interruptions from Sri G. Kishan Reddy)

SRI AKBARUDDIN OWAISI: Sir, with the announcement of demonetization decision by the Government of India, no family, no section of our society is happy. During the last five weeks, the people irrespective of caste, creed and community have been struggling to meet their day-to-day basic expenses. Due to rationing of currency at the banks, all the business establishments both big and small, wholesale and retail had been badly hit. Apart from the people, the State Government is also hit by the demonetization. I am sure, the revenues of Telangana State have also dropped and the Government will curtail its expenditure in the coming months due to steep fall in the revenues of the Government. If I am wrong on this, I may be corrected when the Hon'ble Chief Minister give his reply to this debate.

The impact of demonetization will be more on the disadvantaged, underprivileged, poorer sections of society, particularly dalits and aadivasis. The evil effects of demonetization will also be there on the beedi workers, daily wage earners, hawkers, small businessmen, self employed, unorganized and informal sector. I would like to say that only poor people are standing in the serpentine bank queue lines and facing severe hardships but the big people and VIPs are not found in the bank queue lines.

In his statement, the Hon'ble Chief Minister has said that so far nineteen thousand crores of rupees have so far been received by the State Government, out of which 96% of the currency was in big denomination. Is it right or wrong, let the Hon'ble Chief Minister say?

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اکبر صاحب! آپ نے جو کہا کہ 19,109 کروڑ جس کے بارے میں میں نے کہا کہ آئے ہیں ریاستی حکومت کے پاس نہیں آئے، RBI سے اپنی ریاست میں آئے ہیں۔ اس میں زیادہ تر 2,000 کے نوٹ ہیں وہ صحیح ہے۔

Let us come to a conclusion as to how to overcome those problems. Let us not criticize it. Let us find better ways to help our people.

جناب اکبرالدین اویسی(Janab Akbaruddin Owaisi): صاحب! میں criticize کرنے کے بارے میں نہیں کہہ رہا ہوں۔میں بتا رہا ہوں کہ عوام کو کتنی تکلیف ہے۔صاحب! اب یہ ایسا ہوگیا ہے کہ ہم ٹی آر ایس کی تائید کررہے ہیں، لیکن آپ بی جے پی کی وکالت کررہے ہیں۔بڑا عجیب وغریب situation آگیا ہے۔ہم آپ کی تائید میں ہیں۔۔۔

